# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com


## ఆహార పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలి



03

తెలంగాణ ఎడిటర్ : విప్పల చంద్రశేఖర్ | శనివారం | 23.11.2024 | పేజీలు: 08 | నమూనా సంచిక | వెల : అమూల్యం



## మోడీ వల్లే అదానీ దురాగతాలు పెరిగిపోతున్నాయి

- బీజేపీ అధికారంలోకి వచ్చాక ధనికుడు, పేదలు అనే వ్యత్యాసం పెరిగింది
- అమెరికా అదానీ కుంభకోణం బయటపడింది
- అర్హత లేకున్నా అదానీ కంపెనీలు రుణాలు పొందాయి
- అదానీ అరెస్ట్ అయితే మోడీ రాజీనామా చేయాల్సిందే
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

2



## 'ది సబర్మతి రిపోర్ట్'కు ట్యాక్స్ మినహాయించాలి

- కాంగ్రెస్ కుట్రలను బట్టబయలు చేసిన సినిమా ఇది
- సబర్మతి వంటి సినిమాలు మరెన్నో రావాలి
- జీవీకేమాల్‌లో 'ది సబర్మతి రిపోర్ట్' మూవీని వీక్షించిన కేంద్రమంత్రి బండి సంజయ్

2



ఫార్మారంగంలో 12,490 మందికి ఉద్యోగ అవకాశాలు

# తెలంగాణలో రూ. 5,260 కోట్ల పెట్టుబడులు..



### దేశంలో పేరొందిన ఫార్మా కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు

- సీఎం రేవంత్‌రెడ్డితో 'ఫార్మా' ప్రతినిధుల భేటీ
- గ్రీన్ ఫార్మా కంపెనీలను నెలకొల్పేందుకు ప్రభుత్వంతో ఒప్పందాలు
- పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన ఎంవోయూలపై సంతకాలు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

దేశంలో పేరొందిన ఫార్మా కంపెనీలు హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులకు ముందుకు వచ్చాయి. తమ కంపెనీల కార్యకలాపాల విస్తరణతో పాటు కాలుష్య రహితంగా ఏర్పాటు చేసే గ్రీన్ ఫార్మా కంపెనీలను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. వివిధ ఫార్మా కంపెనీల ప్రతినిధులు శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో సంప్రదింపులు జరిపారు. ఎంఎస్ఎన్ గ్రూప్, లారస్ ల్యాబ్స్, గ్లాండ్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్, అరబిందో ఫార్మా, హెటిరో ల్యాబ్స్ కంపెనీల ప్రతినిధులు, టీఎస్ఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫార్మా కంపెనీల ప్రతినిధులు తమ పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన ఎంవోయూలపై సంతకాలు చేశారు. ఈ ఆరు కంపెనీలు కలిసి దాదాపు రూ.5260 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి. వీటి ద్వారా ఫార్మా రంగంలో 12490 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిన ఫార్మా సిటీలో వీటికి అవసరమైన యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించనుంది. ఎంవోయూల ఒప్పందాల ప్రకారం ఎంఎస్ఎన్ లాబోరేటరీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌తో పాటు ఆర్ అండ్ డీ సెంటర్ నెలకొల్పనుంది. లారస్ ల్యాబ్స్, అరబిందో ఫార్మా ఫార్ములేషన్ యూనిట్లు నెలకొల్పుతాయి. గ్లాండ్ ఫార్మా ఆర్ అండ్ డీ సెంటర్, ఇంజెక్టబుల్స్, డ్రగ్ సబ్స్టన్స్ మాన్యుఫాక్చర్ యూనిట్లను స్థాపించనుంది. డాక్టర్ రెడ్డీస్ లాబ్స్

మిగతా 2లో..

## అదానీతో రేవంత్ దందాను రాహుల్ సమర్థిస్తారా?

- పారిశ్రామికవేత్తలు ఎవరూ ఊరికే విరాళాలు ఇవ్వరని రాహుల్ గాంధీ ప్రసంగాలు
- కాంగ్రెస్ ప్రభుత్వం రూ.100 కోట్లు విరాళం తీసుకుంది
- రాహుల్ గాంధీకి తెలిసి తీసుకున్నారా?
- ఢిల్లీలో అదానీ మంచివాడు కాదు.. గల్లీలో మాత్రం అదానీ మంచోడా?
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

తెలంగాణలో అదానీతో రేవంత్ రెడ్డి దందాను రాహుల్ గాంధీ సమర్థిస్తున్నారా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ప్రతి రోజు అదానీని విమర్శించే రాహుల్ గాంధీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలకు మద్దతిస్తున్నారా? చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంపై కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో

మిగతా 2లో..

## తప్పులు చేసి నీతులు చెబుతారా?

### ఖమ్మంలో హరీశ్‌రావు పర్యటన ఓ జోక్

- పువ్వాడ అజయ్‌కు ఏమీ కనబడవు.. దమ్ముంటే నాతో రండి.. కలిసి నడుద్దాం
- ఏనుగులు పోతుంటే కుక్కలు మొరుగుతూనే ఉంటాయి
- రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి

2



## బోనస్ మాట బోగస్‌గా మారింది

- కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది
- మార్కెట్‌లలో ఇప్పటి వరకు మద్దతు ధర రాలేదు
- కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు
- ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు

2





## మరికొన్ని డాక్యుమెంట్లు ఇవ్వండి

- వాటి ఆధారంగా జస్టిస్ పీసీఘోష్ కమిషన్ నివేదిక
- నీటిపారుదల శాఖకు కాళేశ్వరం కమిషన్ ఆదేశం
- ఈనెల 25న కాళేశ్వరం కమిషన్ తదుపరి విచారణ

2

## మనసును చంపుకొని పని చేయాల్సి వస్తోంది

- అక్రమ నిర్మాణాలు తొలగించడం, కొత్త నిర్మాణాలు అడ్డుకోవడమే మా బాధ్యత
- అనుమతులు లేకుండా ఉన్న ఇళ్లు.. పెద్దవాళ్లవైనా, పేదలవైనా కూల్చక తప్పదు
- మానవత్వంతో ఆలోచిస్తే సమాజమంతా బాధపడాల్సి వస్తుంది
- హైడ్రా కమిషనర్ రంగనాథ్



2

## స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి..

- ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టు సంచలన తీర్పు
- పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై విచారణ
- పదో షెడ్యూల్ ప్రకారం స్పీకర్ తీసుకోవచ్చని సూచన



2



2

## భారతీయ సంస్కృతిని పటిష్ఠం చేయాలి

- దేశ ప్రజల్లో సాంస్కృతిక, స్వాభిమాన్ భావన నెలకొల్పాలి
- రాష్ట్రాలను బలోపేతం చేసే దిశగా లోక్ మంథన్ కార్యక్రమాలు
- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- శిల్పారామంలో లోక్‌మంథన్ ప్రధాన కార్యక్రమం ప్రారంభం



## భారతీయ సంస్కృతిని పటిష్ఠం చేయాలి

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

భారతీయ సంస్కృతి, ఆచారాలను నిరంతరం పటిష్ఠం చేయాల్సి ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ్ము అన్నారు. హైదరాబాద్‌లోని శిల్పారామంలో లోక్‌మంథన్ ప్రధాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. దేశ ప్రజల్లో సాంస్కృతిక, స్వాభిమాన్ భావన నెలకొల్పాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రాలను బలోపేతం చేసే దిశగా లోక్‌మంథన్ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. '2018లో రాంచీలో లోక్‌మంథన్ కార్యక్రమంలో పాల్గొన్నా. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పటిష్ఠానికి ఈ ప్రయత్నం గొప్పది. ఇందులో పాల్గొంటున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నా. భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సంస్కృతిలో భాగం. ఇది ఇంద్రధనస్సులోని సౌందర్యాన్ని సూచిస్తుంది' అని ద్రౌపదీ ముర్మ్ము అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



## 'ది సబర్మతి రిపోర్ట్'కు ట్యాక్స్ మినహాయించాలి

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

కాంగ్రెస్ చరిత్రను కనుమరుగు చేస్తోందని, 'ది సబర్మతి రిపోర్ట్' సినిమాకు ట్యాక్స్ మినహాయింపు ఇవ్వాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్ జీవీకేమాల్‌లో 'ది సబర్మతి రిపోర్ట్' మూవీని బండి సంజయ్ పలువురితో కలిసి వీక్షించారు. 'కాంగ్రెస్ కుట్రలను బట్టబయలు చేసిన సినిమా ఇది. ఒక వర్గానికి కొమ్ము కాస్తూ కాంగ్రెస్ చరిత్రను కనుమరుగు చేస్తూనే ఉంది. క్రికెట్‌లో పాకిస్తాన్ గెలిస్తే ఇండియాలో సంబురాలు చేసుకునే వాళ్లను ఏమనాలి? ఇండియా గెలవొద్దని కోరుకునే వాళ్లను ఏమనాలి? ఇప్పటికీ మినీ పాకిస్తాన్, మినీ బంగ్లాదేశ్, మినీ ఆఫ్ఘనిస్తాన్ బస్తీలున్నాయి. సమాజంలో ఇకనైనా మార్పు రావాలి. సబర్మతి వంటి సినిమాలు మరెన్నో రావాలి. ప్రతి ఒక్కరూ ఈ సినిమాను చూడాలి. కాంగ్రెస్ కార్యకర్తలంతా ఈ సినిమా చూసి వాస్తవాలు తెలుసుకోవాలి'అని బండిసంజయ్ హితవు పలికారు.

# బోనస్ మాట బోగస్‌గా మారింది

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**



కాంగ్రెస్ పార్టీ రైతుల ధాన్యం అమ్మకాలపై రివ్యూ చేయడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కేవలం ఎక్కడెక్కడ తక్కువ మందు అమ్ముతున్నారని దానిపై మాత్రమే రివ్యూలు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. రైతులకు ఎన్నికల ముందు బోనస్ ఇస్తామని ఇచ్చిన వాగ్దానం అంతా బోగస్‌గా మారి పోయిందన్నారు. ఖమ్మం జిల్లాలో రెండు రోజులపాటు హరీష్‌రావు పర్యటన నేపథ్యంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌ని సందర్శించారు. అక్కడ పత్తి రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో పత్తి రైతులు పెట్టుబడిన రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సీజన్‌లో కింటా పత్తికి 6000 6500 మధ్య మాత్రమే వచ్చిందన్నారు. ఎంఎస్పీ 7500 ఉంటే ఆ ధర ఎందుకు రైతుకు పలకడం లేదన్నారు. తేమశాతాన్ని ఇనాం ద్వారా చూడండి రైతుకు మద్దతు ధర ఇవ్వండన్నారు. కాంగ్రెస్ ప్రాధాన్యత మొత్తం కూడా మద్యం అమ్మకాలపైనే ఉంది కానీ రైతులపై లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలను తాగించేందుకు ఎక్కడెక్కడ తక్కువగా తాగుతున్నారు రివ్యూలు మీటింగులు చేసి తెలుసుకుంటున్నారు అని మండిపడ్డారు. కానీ వడ్లు పత్తి మద్దతు ధరలపై ఎటువంటి రివ్యూ మీటింగ్‌లో చేసే తీరికలేదని విమర్శించారు. పత్తిని సీసీఐ కేంద్రాలు కొన్నది చాలా తక్కువగా ఉన్నదని, వ్యాపారులకు ఉన్నది ఎక్కువగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్టమన్న సీసీఐ కేంద్రాలు ఎక్కడ ఎటుపోయాయని ప్రశ్నించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బ్రహ్మాండంగా మాటలు చెబుతున్నారు కానీ, చేతల్లో లేదు అని హరీశ్‌రావు అన్నారు. ఆంధ్రా నుంచి వచ్చిన దళారులు వడ్లు కొనుగోలు చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని ఆరోపించారు. ఇప్పటివరకు ప్రభుత్వం 19 మెట్రిక్ టన్నులు వడ్లు కొనుగోలు చేసింది వారికి బోనస్ ఇచ్చారా అని ప్రశ్నించారు. కానీ ఆ బోనస్ అంతా కూడా ఇప్పుడు బోగస్ గా మారిపోయిందని హరీష్ రావు ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న ఒకరిపై ఒకరు పై చేయి సాధించటం కోసం పోటీలు పడుతున్నారు తప్ప ప్రజల గురించి, అభివృద్ధి గురించి ఆలోచించడం లేదని హరీష్ రావు ఆరోపించారు. రైతులు పండించిన అన్ని పంటలకు 500 బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

# మోడీ వల్లే అదానీ దురాగతాలు పెరిగిపోతున్నాయి

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**



మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ధనికుడు.. పేదలు మధ్య వ్యత్యాసం పెరిగిపోతుందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మోడీ వల్లనే అదానీ దురాగతాలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. అమెరికా అదానీ కుంభకోణం బయట పడిందని, మన రాష్ట్రంలో కొంతమంది పెద్దలకు ముడుపులు అందాయన్నారు. అర్హత లేకుండా అదానీ కంపనీ రుణాలు పొందిందని, అదానీ అరెస్ట్ అయితే ప్రధాని మోడీ రాజీనామా చేయాల్సి వస్తుందన్నారు. మోడీ వచ్చాకా.. అదానీ ఆస్తులు ఎలా పెరిగాయి..? అని ఆయన ప్రశ్నించారు. కేంద్రం బాసటగా ఉండటం వల్లనే ఆస్తులు పెరిగాయని, అదానీ వ్యవహారంపై జేపీసీ వేయాలన్నారు. కేటీఆర్ కూడా స్కిల్ యూనివర్సిటీకి వంద కోట్లు ఇస్తా అంటే తీసుకుంటామని, అదానీ వంద కోట్లు స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చారన్నారు. చట్టానికి లోబడి వ్యవహరిస్తున్నామని, మేం కుదుర్చుకున్న ఒప్పందం చట్ట విరుద్ధం ఐతే వెనక్కి తీసుకుంటామన్నారు. రాహుల్‌గాంధీ జేపీసీ అడుగుతున్నారన్నారు. కేటీఆర్.. బీజేపీ వేరు కాదని, బీజేపీ.. బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటే అన్నారు. కేటీఆర్‌కి సన్నిహిత ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా తమకు టచ్‌లో ఉన్నారని, చాలా మంది క్యూ కడతారన్నారు. పార్టీ చేస్తున్న అభివృద్ధి నీ చూసి పార్టీ లోకి రావాలని చూస్తున్నారని, అనర్హత వేటు నిర్ణయం స్పీకర్ పరిధి అని, చట్టం ప్రకారం వ్యవహరిస్తారన్నారు. ఎవరెవరు పార్టీలో చేరతారనేది త్వరలోనే తెలుస్తోందన్నారు.

# మనసును చంపుకొని పని చేయాల్సి వస్తోంది



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలు తొలగించడంతో పాటు, చెరువుల్లోకి కొత్త నిర్మాణాలు రాకుండా అడ్డుకోవడమే తమ బాధ్యత అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. చెరువులను పునరుద్ధరించాలంటే ఇళ్లను కూల్చాల్సిన అవసరం లేదన్నారు. చెరువులో నీటి విస్తీర్ణం, సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లు, విలేజ్ మ్యాప్‌లను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నామన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రంగనాథ్ మాట్లాడారు. 'అమీన్‌పూర్ చెరువు తూములు మూసివేయడం వల్లే లేఅవుట్లు మునిగాయి. ఎఫ్‌టీఎల్ లెవెల్ పరిగణనలోకి తీసుకొని చెరువులు సర్వే చేయిస్తాం. తప్పుడు అనుమతులు ఇచ్చినవి, అనుమతులు రద్దు చేసిన ఇళ్లను మాత్రమే హైడ్రా కూల్చివేసింది. అనుమతులు లేకుండా ఉన్న ఇళ్లు.. పెద్దవాళ్లవైనా, పేదలవైనా కూల్చక తప్పదు. కొంతమందిపై చర్యలు తీసుకోవడం వల్లే హైడ్రా చేసే పని అందరికీ తెలిసింది. ప్రజల్లో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లపై అవగాహన వచ్చింది.. దీనిపై చర్చ కూడా జరుగుతోంది. అక్రమ నిర్మాణాల విషయంలో.. మానవత్వంతో ఆలోచిస్తే సమాజమంతా బాధపడాల్సి వస్తుంది. కొన్నిసార్లు మనసును చంపుకొని పని చేయాల్సి వస్తోంది. ఎఫ్‌టీఎల్ పరిధి నిర్ధరించాక ఏదైనా నిర్మాణం చేపడితే అలర్ట్ వస్తుంది. అక్రమ నిర్మాణాల నియంత్రణకు అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తున్నాం. ఇప్పటివరకు ఎన్నో ఆక్రమణలు జరిగాయి.. ఇకపై అలా జరగకుండా అడ్డుకోవడమే ప్రభుత్వ ఉద్దేశం. హైడ్రా పనితీరు కారణంగా ప్రజల్లో అవగాహన పెరిగింది. చెరువులు ఆక్రమణకు గురికాకుండా స్థానికులు కూడా నిఘా పెడుతున్నారు' అని రంగనాథ్ తెలిపారు.

# అదానీతో రేవంత్ దందాను రాహుల్ సమర్థిస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. పారిశ్రామికవేత్తలు ఎవరూ ఊరికే విరాళాలు ఇవ్వరని మహారాష్ట్ర ఎన్నికల సభల్లో రాహుల్ గాంధీ చెప్పారు. "నీకిది, నాకది" అని ఏదో పెద్దదే ఆశించి ఇస్తారని అన్నారు. మరీ ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.100 కోట్లు అదానీ నుంచి విరాళం తీసుకుంది. రాహుల్ గాంధీకి తెలిసి తీసుకున్నారా? లేక తెలియకుండా తీసుకున్నారా? కాంగ్రెస్ జాతీయ పార్టీ. దానికి దేశవ్యాప్తంగా ఒక్కటే విధానం ఉండాలి కదా? కానీ ఢిల్లీలో అదానీ మంచివాడు కాదు.. గల్లీలో మాత్రం అదానీ మంచోడు. కాంగ్రెస్ పార్టీది గల్లీలో ఒక నీతి... ఢిల్లీలో మరో నీతి? బీజేపీది డబుల్ ఇంజిన్ అంటున్నారు. మరి కాంగ్రెస్‌ది డబుల్ స్టాండర్డ్స్? కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు. అదానీ వ్యవహారంలో కాంగ్రెస్ వాళ్లు గుడ్ అదానీ, బ్యాడ్ అదానీ అనే విధానం పాటిస్తున్నారు. వాళ్ల పార్టీకి చందాలు ఇచ్చి ఆర్థికంగా సాయం చేస్తే గుడ్ అదానీ అంటారు. అది వేరే పార్టీలతో కలిసి వ్యాపారాలు చేస్తే బ్యాడ్ అదానీ అంటారు. తెలంగాణలో అదానీతో రేవంత్ రెడ్డి దందాను రాహుల్ గాంధీ సమర్థిస్తున్నారా? తెలంగాణ కన్నా తక్కువ తలసరి ఆదాయం ఉన్న కెన్యా ప్రభుత్వం ఆత్మగౌరవంతో వ్యవహరించింది. అదానీ మీద అమెరికాలో కోర్టు తీర్పు



ఇవ్వగానే, అదానీతో వ్యాపార సంబంధాలను రద్దు చేస్తామని కెన్యా అధ్యక్షుడు ప్రకటించారు. రాహుల్ గాంధీ మాత్రం అదానీ దుర్మార్గుడు అంటారు. మరి కెన్యా ఒప్పందాలు రద్దు చేసుకుంటే మీరు ఎందుకు రద్దు చేయటం లేదు? అదానీ నుంచి రూ.12,400 కోట్ల వ్యాపార ఒప్పందాలు చేసుకున్నారని కేటీఆర్ గుర్తు చేశారు. రాహుల్ గాంధీ వెంటనే మీ ముఖ్యమంత్రికి ఫోన్ చేసి అదానీతో ఒప్పందాలు రద్దు చేయమని ఆదేశించాలి. ప్రధానితో అదానీ దోస్తీని విమర్శించే రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి అదానీతో దోస్తీ చేస్తే ఎందుకు ఊరుకుంటున్నారు? అదానీతో వ్యాపారం దేశానికి నష్టమని రాహుల్ గాంధీ అంటారు. మరి తెలంగాణకు ఏ విధంగా మేలు జరిగిందో చెప్పాలి. కాంగ్రెస్ హైకమాండ్‌ను కాదని తెలంగాణలో అదానీకి రెడ్ కార్పెట్ వేశారా? అలాగైతే కాంగ్రెస్ పరంగా అది చాలా నష్టం చేసే పని. వెంటనే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల కూడా అదానీతో ఒప్పందాలను పునసమీక్షించాలని కోరారని కేటీఆర్ గుర్తు చేశారు. స్కిల్ యూనివర్సిటీకి విరాళం సరియైనదేనని రాహుల్ గాంధీ భావిస్తున్నారా? అదానీ అవినీతి పరుడని రాహుల్ గాంధీ అంటుంటారు. అలాంటి వ్యక్తితో వ్యాపారం ఎందుకు చేస్తున్నారు? ఇదంతా రాహుల్ గాంధీకి తెలిసే జరుగుతుందని భావిస్తున్నాం. రేవంత్ రెడ్డి గారిపై వెంటనే చర్యలు తీసుకోండి. స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన వంద కోట్లు వెనక్కి ఇవ్వండి. రామన్నపేటలో అదానీ సిమెంట్ ఫ్యాక్టరీకి ప్రజాభిప్రాయ సేకరణకు ప్రజలు వ్యతిరేకిస్తుంటే కాంగ్రెస్, బీజేపీ ఎందుకు నోరు విప్పడం లేదు? దేశం ప్రతిష్ట మంటగలిసిపోతే బీజేపీ ఎందుకు స్పందించటం లేదు? బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ ప్రయోజనాల కోసం నిజమైన పోరాటం చేస్తోంది. అదానీ వ్యవహారంపై ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ వెంటనే స్పందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.



## తెలంగాణలో రూ.5,260 కోట్ల పెట్టుబడులు..

(మొదటి పేజీ తరువాయి)

ఇంజెక్టబుల్, బయో సిమిలర్ల యూనిట్ ఏర్పాటు చేస్తుంది. హెటిరో ల్యాబ్స్ ఫినిషిడ్ డోస్, ఇంజక్టబుల్ తయారీ పరిశ్రమ నెలకొల్పనుంది. మరో నాలుగు నెలల్లో ఫార్మా కంపెనీలు తమ నిర్మాణ పనులు చేపట్టేందుకు వీలుగా స్థలాలను కేటాయించటంతో పాటు, ఫార్మా సిటీలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. డాక్టర్ రెడ్డీ ల్యాబ్స్ డైరెక్టర్ సతీష్ రెడ్డి, లారస్ ల్యాబ్స్ ఈడీ వివి రవికుమార్, గ్లాండ్ ఫార్మా సీఈవో శ్రీనివాస్, ఎంఎస్ ల్యాబ్స్ సీఎండీ ఎంఎస్ఎన్ రెడ్డి, అరబిందో డైరెక్టర్ మదన్‌మోహన్ రెడ్డి, హెటిరో గ్రూప్ ఎండీ బి.వంశీకృష్ణ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి..

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**



ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు తీర్పునిచ్చింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం కొట్టేసింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో ఉంచుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరడంతో వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద్‌లు పిటిషన్లు దాఖలు చేశారు. వీటితోపాటు దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. అనర్హత పిటిషన్‌లను స్పీకర్ స్వీకరించకపోవడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. సెప్టెంబర్ 9న దీన్ని విచారించిన సింగిల్ జడ్జి.. 4 వారాల్లో అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలని తీర్పు వెలువరించారు. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీళ్లపై ఇటీవల వాదనలు ముగియగా తీర్పును వాయిదా వేసింది. తాజాగా స్పీకర్ తీసుకోవాలంటూ శుక్రవారం ఉన్నత న్యాయస్థానం తీర్పును వెలువరించింది.

## మరికొన్ని డాక్యుమెంట్లు ఇవ్వండి

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**



కాళేశ్వరం కమిషన్ తదుపరి విచారణ సోమవారం నుంచి జరగనుంది. ఆ రోజు నుంచి రోజుకు 14 మంది చొప్పున క్షేత్రస్థాయి ఇంజినీర్లను కమిషన్ విచారించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల నిర్మాణంలో క్షేత్రస్థాయిలో పనిచేసిన ఇంజినీర్లను జస్టిస్ పీసీ ఘోష్ విచారణ చేయనున్నారు. అనంతరం ఐఏఎస్ అధికారులు, విశ్రాంత అధికారులను క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తారు. వారితోపాటు గుత్తేదార్లు, కమిషన్ ముందు అఫిడవిట్ దాఖలు చేసిన ఇతర వ్యక్తులను కూడా విచారించనున్నారు. బ్యారేజీల పనుల్లో సబ్ కాంట్రాక్టర్ల వ్యవస్థపై కమిషన్ దృష్టి సారించింది. అందులో భాగంగా క్షేత్రస్థాయి ఇంజినీర్ల నుంచి అవసరమైన సమాచారాన్ని రాబట్టనుంది. ఇంజినీరింగ్ అంశాలన్నీ పూర్తయిన తర్వాత ఆర్థిక అంశాలు, నిధులకు సంబంధించిన వాటిపై దృష్టి సారిస్తారు. కాగ్, విజిలెన్స్ నివేదికలను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. అకౌంట్స్ సంబంధిత అధికారులను కూడా విచారణ చేయనున్నారు. మూడు బ్యారేజీలకు సంబంధించి మరికొన్ని డాక్యుమెంట్లు ఇవ్వాలని నీటిపారుదల శాఖను కమిషన్ ఆదేశించింది. కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన పలు అంశాలపై కమిషన్ ఇప్పటికే ఓ అవగాహనకు వచ్చింది. ఎక్కడ ఏం జరిగింది.. లోపాలు ఏమున్నాయి.. ఎవరి ప్రమేయం ఉంది.. తదితర అంశాలకు సంబంధించిన ఆధారాలు లభించినట్లు సమాచారం. వాటన్నింటి ఆధారంగా జస్టిస్ పీసీఘోష్ కమిషన్ నివేదిక సిద్ధం చేయనుంది.

## తప్పులు చేసి నీతులు చెబుతారా?

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

బీఆర్ఎస్ నేతలు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి మండిపడ్డారు. ఖమ్మంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కొండలు.. గుట్టలు మింగిన వాళ్లు ఈ రోజు నీతులు చెబుతున్నారంటూ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఒక మాట, కేంద్రంలో ఓ మాట మాట్లాడుతున్నారని.. సీఎంని, మంత్రులను కావాలనే విమర్శిస్తున్నారని ఆమె దుయ్యబట్టారు. శుక్రవారం హరీశ్‌రావు 8 గంటలకే మార్కెట్‌కి వెళ్లి పర్యటన చేయడం హాస్యాస్పదం. వ్యవసాయం గురించి తెలిసివాళ్లకు రైతులు ఏ సమయానికి మార్కెట్‌కు వస్తారో తెలుస్తుంది. మీకు ప్రాజెక్టులు, వాటి మీద వచ్చే కమిషన్ల గురించి మాత్రమే తెలుసు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిద్రాహారాలు మాని పని చేస్తున్నారు. రైతులకు బేడీలు వేసిన వాళ్లు రైతుల గురించి మాట్లాడుతున్నారు.'' అంటూ రేణుకా చౌదరి ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది. ఆ అప్పుల ఊబి నుంచి రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బయటకు తీసుకొస్తుంది. ఉద్యోగులకు మొదటి తేదీ నాడే జీతాలు చెల్లిస్తోంది. సుజాతనగర్‌లో నకిలీ విత్తనాలు రైతులను నష్ట పరిచిన కంపెనీ యాజమాన్యంతో వారందరికీ పరిహారం చెల్లించేలా చేశాం. కొత్తగూడెం విమానాశ్రయం ప్రాసెస్ నడుస్తుంది. త్వరలోనే ఎయిర్‌పోర్ట్ రాబోతుంది'' అని రేణుకా చౌదరి తెలిపారు.







# శతాధిక వృద్ధురాలు మృతి

**ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:**

గంగాధర మండలంలోని కొండన్నపల్లి గ్రామంలో విలాసాగరం లస్మవ్వ అనే శతాధిక వృద్ధురాలు 110 సంవత్సరాల వృద్ధురాలు నేటి ఉదయం పరమపదించారు. లాస్మవ్వ కు ఒక్క కుమారుడు,ముగ్గురు కూతుళ్ళు ఉన్నారు.110 ఏళ్ల వయసులో కూడా సొంతంగా ఆమె పనులు చేసుకుంటుంది .ఇతరుల మీద అధారపడలేదు మంచి ఆరోగ్యవంతమైన జీవితం గడిపినట్లు గ్రామస్తులు తెలిపారు. లాస్మవ్వ కు మొత్తంగా 23 మంది మనుమలు మనుమరాలు ఉన్నారు. ఈ గ్రామంలో 100 సంవత్సరాల దాటిన ఈమె సమకాలికులు ఇంకా ఇద్దరు ఉండడం గమనార్హం. లస్మవ్వ శైవ భక్తురాలు కావటంతో సాంప్రదాయ బద్ధంగా ఖననం చేశారు.




# ఆర్యవైశ్య మహాసభ జిల్లా మీడియా కమిటీ కో చైర్మన్ గా తాటిపల్లి నరసింహస్వామి...!

**ప్రజాభూమి ప్రతినిధి, వేములవాడ టౌన్:**

ఆర్యవైశ్య మహా సభ జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన బుస్స దశరథమ్ నూతన జిల్లా మీడియా కమిటి సభ్యుల ఎంపిక ఏర్పాటు చెయ్యడం జరిగింది. ప్రస్తుతం మీడియాలో వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేస్తున్న వేములవాడ పట్టణానికి చెందిన తాటిపల్లి నరసింహస్వామిని జిల్లా కమిటీ విభాగంలో మీడియా కమిటీ కో చైర్మన్ గా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబర్ లు, పట్టణ కమిటీ మెంబర్ లు అధ్యక్ష, ఉపాధ్యక్షులు పాల్గొనడం జరిగింది. జిల్లా మీడియా కమిటీ కు చైర్మన్ గా నియామక ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా అధ్యక్షులకు తాటిపల్లి నరసింహస్వామి ధన్యవాదాలు తెలుపుతూ తన ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్క ఆర్య సోదర, సోదరీమణులకు పేరుపేరునా అభినందనలు తెలియజేస్తూ ఆర్యవైశ్య సంఘానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని సంఘ సభ్యులు కోరిన విధంగా సంఘాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి మీడియా పరంగా ఎలాంటి ఆపద వచ్చిన తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ మీడియా పరంగా సహాయం అందించడం తోపాటు తానున్నానని భరోసా కల్పించి ఆర్యవైశ్య సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని నింపుతానని ఎల్లవేళలా అండగా ఉంటాన్నారు. తన ఎంపిక చేసినందుకు ఆర్యవైశ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆహార పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలి

- విధ్యా బోధనలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి
- విద్యాలయాల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజాభూమి ప్రతినిధి, తంగళ్లపల్లి:**



రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ఆహార పదార్థాల నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారించి , విద్యార్థులకు రుచి కరమైన భోజనాన్ని అందించాలని ప్రిన్సిపాల్ లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్ళ పల్లి మండలం నేరెళ్ళ లోని తెలంగాణ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయం ఆవరణలో పరిశుభ్రత పనులు పరిశీలించారు. అనంతరం కిచెన్ లోకి వెళ్లి, కూరగాయలు, పండ్లు ఇతర పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. పలు కూరగాయలు, పండ్ల నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోకి వెళ్ళారు. ఉపాధ్యాయురాలు పాఠాలు బోధిస్తుండగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులను పలు అంశాలపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. వారి సందేహాలు నివృత్తి చేశారు. నర్సింహులపల్లి, తంగళ్లపల్లి లోని ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పై ఆరా తీశారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ అంశాల్లో నిష్ణాతులను చేయాలని సూచించారు. స్థానిక అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి, విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు.ఇక్కడ జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం

**ప్రజాభూమి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల:**




సిరిసిల్ల పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లోభారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కంచర్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.రవి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గురుకులాలను నరక కుపంల మార్చారని.ప్రభుత్వ పాఠశాలలా లేక ప్రాణాలు తీసే విషవలయాలా అని, గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్ తో అనారోగ్యం పాలైఓ విద్యార్థిని 20 రోజులుగా నిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్ పై కొట్టుమిట్టాడుతున్నది. అలాగే కొన్ని హాస్టల్ లో పాముకాటుకు గురైన విద్యార్థిలు ఆసుపత్రిలో చేరుతున్నారు,అలాగే నారాయణ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో 50 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారు అని రాష్ట్రంలోని గురుకులలో ప్రభుత్వ పాఠశాలలో అసలు ఏం జరుగుతున్నది. ప్రభుత్వానికి ప్రశ్నించారు విద్యార్థులు పాఠాలు నేర్చుకోవడం కాదు ప్రాణాలతో బయటపడితే చాలు అనే పరిస్థితిని తీసుకొచ్చింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరే విద్యాశాఖ గురుకుల శాఖ అంటిపెట్టుకొని ఉన్న విద్యార్థులు వారి సమస్యలు కనిపించడం లేదా అని 11 నెలల కాలంలో 36 మంది విద్యార్థులు చనిపోతే 600కు పైగా ఫుడ్ పాయిజన్ జరిగితే ఇప్పటివరకు ప్రక్షాళన చేసింది లేదు అని ఆయన మండి పడ్డారు. అయ్య రేవంత్ రెడ్డి ఇందుకేనా మీరు విజయోత్సవలు జరుపుతున్నది.?మీ నిర్లక్ష్య పూరిత వైఖరికి ఇంకెంతమంది విద్యార్థులు బలి కావాలి? ఇప్పటికైనా అధికారులతో రివ్యూ జరిపించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వెంటనే ఆస్పత్రి పాలైన నారాయణపేట విద్యార్థులను హైదరాబాదుకు తరలించి మెరుగైన వైద్యం అందించాలని బిఆర్ఎస్వి పక్షాన డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతాం అని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్ నాయకులు కొడం వెంకటేష్.ఒగ్గు అరవింద్ .అనిల్ గౌడ్. మూడ సాయి. కోడి రోహిత్ .శ్యామల శ్రీకాంత్. వెలుమల శ్రీనివాస్ .కొండి నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు రక్షణ చట్టం కావాలి

ఐ.ఏ.ఎల్ రాష్ట్ర నాయకులు మర్రి వెంకటస్వామి

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్:**




భారత న్యాకరీంనగర్యవాదుల సంఘం ఐ ఏ ల్ రాష్ట్ర ద్వితీయ మహాసభలు ఈనెల 30,డిసెంబర్ 1 న హన్మకొండ లో జరిగే మహాసభల వాల్ పోస్టర్ ను శుక్రవారం కరీంనగర్ జిల్లా కోర్టు లో ఐ.ఏ.ఎల్ రాష్ట్ర నాయకులు,సీనియర్ అడ్వకేట్ మర్రి వెంకటస్వామి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ రోజు రోజుకీ న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని, న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందనీ,తక్షణమే న్యాయవాదుల రక్షణ కోసం చట్టం చేయాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే న్యాయవాదుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన న్యాయవాదుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, జూనియర్ న్యాయవాదులకు ప్రతి నెల 5000 రూపాయలు స్టైఫండ్ ఇవ్వాలని, హెల్త్ కార్డులను 10 లక్షలకు పెంచాలని, హౌసింగ్ సొసైటీ కింద ప్రతి న్యాయవాదికి ఇంటి స్థలం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఇండియన్ అసోషియేషన్ ఆఫ్ లాయర్స్ ఐ . ఏ .ఎల్. రాష్ట్ర ద్వితీయ మహాసభలు ఈ నెల 30, డిసెంబర్ 1 న హనుమకొండ జిల్లాలో జరగనున్నాయని, మహాసభలలో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుందని మహాసభల జయప్రదానికై కరీంనగర్ జిల్లా నుండి అధిక సంఖ్యలో న్యాయవాదులు హాజరై జయప్రదం చేయాలని వెంకటస్వామి న్యాయవాదులను కోరారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సత్యనారాయణ,మురహరి రావు, బాలకృష్ణ రావు,లక్ష్మణ్ రావు,వేణుగోపాల్, న్యాయవాదులు వివేకానంద,శంకరయ్య, రేణుక,మహేందర్,ఆంజనేయులు,రాజశేఖర్ లు పాల్గొన్నారు.

# పనిష్మెంట్ ఇచ్చిన అధికారులే... ప్రమోషన్ ఎట్లిస్తరు ?

- ఎమ్మెల్యే చెప్తే ప్రొసీడింగ్ తో ప్రమోషన్ ఇస్తారా ?
- ప్రొసీడింగ్ ఇచ్చి చట్టవ్యతిరేక పనులు చేస్తున్న డిఈఓ వెంటనే సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలి.
- ఏ బి వి పి తెలంగాణ హాస్టల్స్ కన్వీనర్ మారవేని రంజిత్ కుమార్

**ప్రజాభూమి ప్రతినిధి, వీర్నపల్లి:**

మండలంలోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో స్పెషల్ ఆఫీస్ గా పనిచేసే ఉద్యోగి నిర్లక్ష్యంతో ఓ విద్యార్థి గోడదూకి గాయాలపాలైందని డీఈవో ఆమెను బదిలీ చేశారు. రుద్రంగి కేజీబీవీలో సీఆర్పీగా విధులు నిర్వర్తించాలని గత నెలలో ఉత్తర్వులు జారీచేశారు. పక్షం రోజులు గడవక ముందే తిరిగి బోయినపల్లి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ గా నియమిస్తూ గత నెల 29న ఉత్తర్వులు ఇచ్చారు.చొప్పదండి ఎమ్మెల్యే మౌఖిక ఆదేశాల మేరకు వీర్నపల్లి లో పనిష్మెంట్ గురైన చర్యలల్లో భాగంగా రుద్రంగి సి ఆర్ పి గా అక్కడి నుండి వారం రోజుల్లో బోయిన్ పల్లి ఎస్ వోగా తీసుకున్నట్లు ఈనెల 1వ తేదీన జిల్లా విద్యాశాఖ వెల్లడించిన ఉత్తర్వుల్లో ఉండడం గమనార్హం.ఎంపీలు, ఎమ్మెల్యే లు, మంత్రులు చెప్పారని పోస్టింగ్ ఇవ్వడం దేనికి సంకేతం? గౌరవ హోదాలో ఉండి ఇలాంటి తప్పుడు పనులను ప్రోత్సహించడం సిగ్గుచేటు.విద్యాశాఖలో రాజకీయ ప్రమేయాన్ని తగ్గించాల్సిన అవసరం ఉంది. చట్టవిరుద్ధమైన పని చేస్తున్న డిఈఓ ను వెంటనే సస్పెండ్ చేయాలి, లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాము. జిల్లాలో విద్యావ్యవస్థను డిఈవో గాలికి వదిలేసారు. పూర్తిగా రాజకీయ నాయకుల కనుసైగల్లోనే పని చేస్తున్నాడు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ను వస్తే ప్రైవేట్ స్కూల్లకు సెలవులిచ్చి, స్కూల్ బస్సులను సమావేశానికి తీసుకెళ్లినా కంటికి కనిపించనట్టే వ్యవహరించడం, జిల్లాలో తరచు ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నా జాగ్రత్త లు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ జిల్లా కన్వీనర్ లోపెల్లి రాజు రావు టౌన్ సెక్రటరీ ఎల్లగందుల శ్రీనివాస్.రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారుడ





# అయ్యప్ప మహా పడిపూజ

**ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:**

మండలంలోని మధురానగర్ సుందరశాస్త్ర అయ్యప్ప ఆలయంలో ఈనెల 25వ తేదీన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు గురుస్వామి గుంజి మల్లికార్జునరావు తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు జీకే శ్రీనివాసరావు, భాష్యం శ్రీనివాస్ పాల్గొంటారని తెలిపారు. అనంతరం మాజీ ఎంపీపీ, ఆలయ ధర్మకర్త శ్రీరామ్ మధుకర్ శ్వేత దంపతుల చేతుల మీదుగా అల్పాహార కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని మహా పడిపూజను విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ అయ్యప్ప స్వాములు రాజిరెడ్డి, మహేష్, పనీంద్ర, రాజిరెడ్డి, రాము తదితరులు ఉన్నారు.

# మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రెడ్డికుంటపల్లి గ్రామ కమిటీ నియామకం

**ప్రజాభూమి ప్రతినిధి, బెజ్జంకి:**

బెజ్జంకి మండలంలోని పోతారం అనుబంధ గ్రామం అయిన రెడ్డి కుంటపల్లి లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని నియమించారు.గ్రామ శాఖ అధ్యక్షులుగా కట్ల మహేందర్,ఉపాధ్యక్షులు కొడముంజ రాజు,మానాల సుమన్,ప్రధాన కార్యదర్శి కొడ ముంజ మహేందర్,గౌరవ అధ్యక్షులుగా కొడముంజ బాబు, సంపత్ శంకర్,కమిటీ సభ్యులుగాసంపత్ మహేందర్,మానాల అశోక్,కట్ట శ్రీనివాస్,బాబు,శంకర్,రాజశేఖర్,నవీన్,కార్తీక్,లక్ష్మణ్,శంకర్ రాజు లని నియమిస్తూ మండల ఇంచార్జి చింతకింది పర్శరాములు నియామక పత్రం అందజేశారు. వీరితో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు వడ్లూరి పర్శరాములు,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోనగిరి ఆనంద్,బోనగిరి గంగారాం లు పాల్గొన్నారు.





# సీలింగ్ కేసు భూమిలో ఉన్న ఇంటి నెంబర్లను అనుమతులను రద్దు చేయండి

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్:**

మండలంలోని నగునూరు గ్రామంలో సీలింగ్ కేసులో ఉన్న సీసీ No. 1052/J/755 జీవి సాధాశివారావు, సంబాశివారావు ఉన్న భూమిలో ఇచ్చిన ఇంటి నెంబర్ ను: 11100 ను రద్దు చేయాలనీ తేదీ : 3102024 రోజున జిల్లా పంచాయితీ ఆఫీసర్ గారికి పిర్యాదు ఇచ్చిన దానిపై ఈ రోజునగునూరు గ్రామపంచాయతీ ఆఫీస్ లో మండల పరిషత్ ఆఫీసర్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో విచారణ చేయడం జరిగినది. ఈ విచారణలో పాల్గొన్న ఏఐఎఫ్ బిజిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ నాగూనూర్ గ్రామ పంచాయితీ పరిధిలో సర్వే నెంబర్ లు 383, 438,439,443, 549,550,581,584,542 లలో ఇంటి నెంబర్ లు ఇచ్చిన వాటిని రద్దు చేయాలనీ, ఇంటి నెంబర్ : 11100 లను రద్దు చేయాలనీ డిమాండ్ చేయడం జరిగింది. 1975 నుండి నగునూర్ గ్రామంలోని పై సర్వే నెంబర్ లపై సీలింగ్ కేసులు నడుస్తున్న ఇంటి నిర్మాణ అనుమతుల ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే ఇచ్చిన ఇంటి నెంబర్ లు, రిజిస్ట్రేషన్ లను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో AIFB పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బద్రి నేత, ఎంపీవో జగన్మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, ఇంటి నిర్మాణ అనుమతులు తీసుకున్న చందు పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల మహాసభ కరపత్రం ఆవిష్కరణ



**ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో బీడీ మహాసభ కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు అధ్య వేణు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్య దర్శి కడారి రాములు మాట్లాడుతూ.. బీడీ కార్మికుల మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అధిక సంఖ్యలో తరలిరావాలని అన్నారు. బీడీ సంఘం జిల్లా నాయకురాలు కెవి అనసూర్య, ధర గంగవ్వ, ఎస్.కె రేష్మ, శోభ్యా, సామేనా, రాధిక, సుల్తానా పాల్గొన్నారు.



# పదోన్నతి పొందిన ఆలయ ఉద్యోగి సుశీల్ కుమార్

**ప్రజా భూమి ప్రతినిధి, వేములవాడ:**

రాజన్న సిరిసిల్ల జిల్లా:(ప్రజాభూమి )దక్షిణ కాశీగా పేరు గాంచిన, ప్రముఖ ప్రసిద్ధ శైవక్షేత్రమైన వేములవాడశ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న నీలి సుశీల్ కుమార్ కు జూనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి కల్పిస్తూ రాజన్న ఆలయ కార్యనిర్వహణాధికారి కె. వినోద్ రెడ్డి శుక్రవారం పదోన్నతి ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా సుశీల్ సహచర ఉద్యోగులు,శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేసి, అభినందనలు తెలియజేశారు.



# ప్రభుత్వ పాఠశాల లో మధ్యాహ్న భోజనం తిన్న విద్యార్థులకు అస్వస్థత

**ప్రజాభూమి ప్రతినిధి,గంగాధర:**

గంగాధర మండలం బూరుగుపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని 20 మంది విద్యార్థులకు అస్వస్థత. కడుపునొప్పి, వాంతులు చేసుకున్న విద్యార్థులు. కొత్త బియ్యం కావడంతో అన్నం సరిగా ఉడక లేదని, బియ్యం ప్రాబ్లం తోనే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్టు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. ఆరోగ్య సిబ్బంది పాఠశాలలోని విద్యార్థులకు చికిత్స అందజేశారు. ప్రస్తుతం విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం లేదు.

# ఉరివేసుకొని విద్యార్థి ఆత్మహత్య

**ప్రజాభూమి ప్రతినిధి, కోనరావుపేట:**

మండలం సుద్దాల గ్రామానికి చెందిన అలువాల వెంకటేష్ (16) అనే విద్యార్థి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అలువాల శ్రీనివాస్ అంజవ్వలకు చెందిన చిన్న కుమారుడు వెంకటేష్. సుద్దాల ప్రభుత్వ పాఠశాలలో 10వ. తరగతి చదువుతున్నాడు. కొడుకు మృతితో బోరుణ విలపిస్తున్న కుటుంబ సభ్యులు. పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించిన పోలీసులు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు..





# టీబీ ఛాంపియన్స్ శిక్షణ కార్యక్రమం

**ప్రజా భూమి ప్రతినిధి, తిమ్మాపూర్ :**

కరీంనగర్ జిల్లా DM&HO గారి ఆదేశాల మేరకు, డిస్ట్రిక్ట్ టీబీ ఆఫిసర్ గారి మార్గదర్శకత్వంలో క్షయ నివారణ విభాగం మరియు టీబి అలర్ట్ ఇండియా ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ వారి సహకారం తో తిమ్మాపూర్ , PHC వైద్యాధికారి ఆధ్వర్యంలో ఈరోజు తిమ్మాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో టీబి చాంపియన్స్ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తిమ్మాపూర్ PHC వైద్యాధికారి డాక్టర్ ప్రణవ్ ,తిమ్మాపూర్ ఎంపీడీఓ విజయ్ కుమార్ ,MPO సురేందర్,క్షయ నివారణ విభాగం టీబి కోఆర్డినేటర్ అశోక్, ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ ప్రభాకర్ హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ PHC డాక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధితో బాధపడి ఆ వ్యాధి నుండి మీరు విజేతలుగా మారారు కాబట్టి మిమ్ములను ఎంపిక చేసి మీకు ఈ శిక్షన యిస్తున్నారు అంటే మీరు ఇతరులకన్నా ప్రత్యేకమైన వారు.

మీరు ఈ ట్రైనింగ్ లో టీబి వ్యాధి గురించి మంచి విషయాలు నేర్చుకొని సమాజంలో ఈ టీబి వ్యాధి నిర్మూలనకు గ్రామాలలో మీ వంతు సహాయం చేయాలని మీ ద్వారా సమాజంలో టీబి వ్యాధిపైన గ్రామపంచాయతి మీటింగ్స్ లో, స్కూల్స్ లో, మహిళా సంఘాల మీటింగ్స్ లో,అవగాహన కార్యక్రమాలు చేస్తూ ఈ వ్యాధి నిర్ములనకు సహకరించాలని కోరారు మరియు టీబి వ్యాధి గురించి వ్యాధి లక్షణాల గురించి, వ్యాధి ఇతరులకు సోకకుండా వుండటానికి జాగ్రత్తల గురించి వివరించారు.తిమ్మాపూర్ MPO సురేందర్ మాట్లాడుతూ మీరు టీబి వ్యాధి వలన



భాదను అనుభవించి ఆ వ్యాధి నుండి బయటపడి ఇంకొకరికి సహాయం చేసే అవకాశం లభించింది దీని సద్వినియోగం చేసుకొని మీ గ్రామాలలో టీబి వ్యాధి నిర్మూలనకు మీ వంతు సహాయ సహకారం అందించాలని కోరారు.ఈ శిక్షణా కార్యక్రమం కొరకు తిమ్మాపూర్, చిగురుమామిడి , PHC లలోని ఆరోగ్య ఉపకేంద్రం వారీగా PHC సిబ్బంది సహకారంతో క్షయ వ్యాధితో పోరాడి గెలిచిన వారిని ఎంపిక చేసి వారికి క్షయ వ్యాధి నివారణ పై శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం వారిచే గ్రామాలలో టిబి వ్యాధి పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని మరియు గ్రామంలో క్షయ వ్యాధితో బాధపడుతున్న వారిలో ధైర్యం నింపుతూ వారిని వ్యాధినుండి విముక్తులను చేయడం జరుగుతుంది అని మరియు ప్రభుత్వం క్షయ వ్యాధికి ఉచిత వైద్యం అందిస్తుందని లక్షణాలు ఉన్నవారు అశ్రద్ధ వహించకూడదు వెంటనే నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవాలని మానకొండూర్ టియు టీబి సూపర్ వైజర్ సదయ్య సూచించారు.

ఈ కార్యక్రమం లో NTEP జిల్లా టీబి కోఆర్డినేటర్ అశోక్ మాట్లాడుతూ అందరు టిబి వ్యాధి పైన అవగాహన కలిగి వుండాలని, మీ ద్వారా సమాజంలో వ్యాధిపైన అవగాహన కల్పించాలని దాని కొరకు మీకు ఈ కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పుతున్నాము వాటి ద్వారా ఎక్కడ ఎలా మాట్లాడాలో వారికి అవగాహన కల్పించారు మరియు వ్యాధి నివారణలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు . ఈ కమ్యూనిటీ ఎంగేజిమెంట్ కార్యక్రమాల ద్వారా పంచాయతి రాజ్ విభాగంతో కలిసి అన్ని డిపార్ట్మెంట్స్ సహకారంతో కరీంనగర్ జిల్లా లోని గ్రామాలను క్షయ వ్యాధి రహిత గ్రామాలుగా మార్చడమే ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం అని జిల్లా కోఆర్డినేటర్ ప్రభాకర్ తెలిపారు ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ PHC హెల్త్ సూపర్ వైజర్ వెంకటేశ్వరి, స్వరూప రాణి,టిబి అలెర్ట్ ఇండియా కమ్యూనిటీ కోర్డినేటర్స్ పారిజాతం ,తిరుపతి ,రాజబోస్,రాజేందర్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# కరపత్రం ఆవిష్కరించిన మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం

**ప్రజా భూమి ప్రతినిధి, గంభీరావుపేట:**

మండల కేంద్రంలో జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో "కరపత్ర ఆవిష్కరణ" అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ తేదీ 23112024 రోజున మాల మాల ఉపకులాల ఆత్మ గౌరవ సభ ఛలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో లహరి ఫంక్షన్ హాల్ జరిగే సభ విజయవంతం చేయాలని. తెలంగాణ రాష్ట్రంలో మాల మరియు మాల ఉపకులాలు అన్ని రంగాలలో వెనుకబడి పోయినారు ముఖ్యంగా గత 40 సంవత్సరాల నుండి ఏ ఒక్క ప్రభుత్వ సంక్షేమ పథకం కూడా అందలేదు గత 30 సంవత్సరాల నుండి విద్యా మరియు ఉద్యోగ రంగాలలో కూడా వెనుకబడి పోయినారు ఈ విషయాన్ని ప్రభుత్వ గణాంకాల (లెక్కల) ఆధారంగా చెబుతున్నాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అంటే 2 జూన్ 2014 నుండి ఇప్పటివరకు విద్య ఉద్యోగ ఉపాధి సంక్షేమ ఆర్థిక రాజకీయ ఇలా అన్ని రంగాల్లో మాల మరియు మాల అనుబంధ కులాలకు తీరని అన్యాయం జరిగింది దళిత బంధు మూడెకరాల భూమి ప్రభుత్వ పథకాలలో మాలలకు



తెలంగాణ ప్రభుత్వం మొండి చేయి ఇచ్చింది కావున ఈ తెలంగాణ రాష్ట్రంలోని 30 లక్షలకు పైబడి ఉన్న మాలలు రానున్న కాలంలో విద్య ఉద్యోగ ఉపాధి సంకేతిక వ్యాపార మరియు రాజకీయ రంగాలలో ముందుకు సాగడానికి కదం తొక్కాలని మాల సమాజానికి విజ్ఞప్తి చేయుచు సిరిసిల్లలో జరుగు మాల మాల అనుబంద కులాల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయగలరని మాల సమాజానికి మనవి చేయుచున్నాము. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కార్యదర్శి దోసల ఉపేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి

నల్ల రాజ్ కుమార్ మండల అధ్యక్షులు లక్కం బాబు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు గంభీరావుపేట పట్టణ అధ్యక్షుడు జంగ రాకేష్ బండ నవీన్ గాదం శంకర్ పెండల బాలయ్య తోడేటి సుదర్శన్ దోసల రామచంద్రం నాందేడ్ మనోజ్ కుమార్ జక్కుల రాజు బంటు శంకర్ మద్దెల బాలరాజు నల్ల శ్రీధర్ దోసల శంకర్ దుబాసి శివరాజం తదితరులు పాల్గొన్నారు



# కళాకారులు ప్రజాపాలన కళా యాత్ర

**ప్రజా భూమి ప్రతినిధి, వేములవాడ:**

తేది 19112024 నుండి 07122024 వరకు 19 రోజులు చేపట్టిన కళా యాత్ర రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 56 వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె దక్కుతుంది గృహజ్యోతి కింద పేదలకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు సిలిండర్, ఆరోగ్య శ్రీ కార్డ్ 5లక్షల నుండి 10లక్షల రూపాయలవరకు పెంచడం జరిగింది, రైతులకు ఎకకాలంలో 2లక్షల రుణ మాఫీ చేసిన ముఖ్యమంత్రి,స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది,మహిళా శక్తి క్యాంటీన్ ల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారికీ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది, నైపుణ్యత ఉన్న యువత అన్ని రంగాల్లో రాణించాలని స్కిల్ యూనివర్సిటీ తో పాటు ఆటల్లో రాణించాలని స్పోర్ట్స్ యూనివర్సిటీ ని రాష్ట్రము లో ప్రారంభం చేయడం జరిగింది ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరములో విజయవంతంగా పూర్తి చేసిన ప్రజాప్రభుత్వం ప్రభుత్వ విజయాలపై సాంస్కృతిక సారథి కళాకారుల ప్రజాపాలన కళాయాత్ర, ఈకార్యక్రమంలో జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం దేవయ్య, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్, గుగ్గిళ్ళ పరుశరాములు, పూడూరు సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, ఆయా గ్రామాల ప్రజలు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వాగేశ్వరి కళాశాలలో 63వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు

**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**

తిమ్మాపూర్ మండలంలో గల వాగేశ్వరీ ఫార్మసీ కళాశాలలో 63వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు శుక్రవారం రోజు ప్రారంభించారు ఇందులో భాగంగా చెల్మెడ ఆనందరావు వైద్య కళాశాల వైద్యురాలు డాక్టర్ దివ్యరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ పై అవగాహన కల్పించారు అలాగే ముఖ్యంగా స్త్రీలలో యూరినరీ ట్రాక్ సంబందించిన వ్యాదులగురించి తగు జాగ్రత్తలు వివరించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సందేహాలను నివృత్తి చేశారు మధ్యానం విద్యార్థులు విజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు ఇందులో 20 రకాల మోడల్స్ నీ ప్రదర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మొదటి ద్వితీయ బహుమతులకు ఎంపిక చేశారు అనంతరం 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్లు మరియూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ రామకృష్ణ, విభాగాధిపతి రాజ్ కుమార్,నవీన్ కుమార్,అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కష్ట కాలంలో పార్టీని నమ్ముకున్న వారికే పదవులను కట్టబెట్టిన ఆది

**ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ :**

కష్టకాలంలో పార్టీని నమ్ముకున్న వారికే పదవులను కట్టబెట్టి కార్యకర్తలు నాయకుల్లో రెట్టింపు ఉత్సాహాన్ని నింపారు స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్. నేడు వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలకవర్గాన్ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్ గా నాగయ్య పల్లి గ్రామానికి చెందిన రొండి రాజు, వైస్ చైర్మన్ గా కనికరపు రాకేష్ ను నియమించారు. 12 మంది సభ్యులతో మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ఏర్పాటు చేశారు. ఇందులో రాగిరి రాజు, ఖమ్మం గణేష్, పాలకుర్తి పరశరాములు, వస్తాది కృష్ణ ప్రసాద్, మానుపాటి పరశురాములు, షేక్ సబీర్, మ్యాక స్రవంతి, కత్తి కనకయ్య, చెరుకు శంకరయ్య, గుర్రం విద్యాసాగర్, దైత కుమార్, చీకోటి నాగరాజు లను నియమించారు. దీంతో నూతన పాలకవర్గ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు..





# శ్రీ చైతన్య కళాశాలలో ఉచిత వైద్య శిబిరం







**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**

తిమ్మాపూర్ లోని శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో శుక్రవారం రోజు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కళాశాల చైర్మన్ రమేష్ రెడ్డి అనంతరం ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో ఉచిత హైపార్ టెన్షన్,డయాబెటీస్,ఒబేసిటీ,ఎనీమియా, నిర్ధారణ పరీక్షలు మరియు అవగాహన క్యాంప్ నీ ప్రారంభించారు, ఈ క్యాంప్ లో 100మంది విద్యార్థులు పరీక్షలు చేయించుకున్నారనీ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన 63వ జాతీయ ఫార్మసీ ఉత్సవాల కొనసాగింపుగా ఫార్మా క్విజ్, పోస్టర్ ప్రాసేటేషన్,ఓరల్ ప్రసెంటేషన్,రంగోలి, ఫైన్ ఆర్ట్స్, పోటీలను కళాశాల చైర్మన్ ఎం రమేష్ రెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల అంశాలపైన ఇచ్చిన ప్రదర్శనలు ఆకట్టుకోవడంతో పాటు విద్యార్థులలో నూతన పరిశోధన అంశాలపైన,నైపుణ్యాలపైన, మరింత అవగాహన పెరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామనరసింహారెడ్డి ,ప్రొఫెసర్ అప్పారావు,(HOD) లు మరియూ మీడియా ఇన్చార్జి రమేష్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు



## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు చిగురుమామిడి కళాశాల విద్యార్థి ఎంపిక..

**ప్రజాభూమి ప్రతినిధి, చిగురుమామిడి :**

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఈసీ మొదటి సంవత్సరం చదువుతున్న పీచుపల్లి గ్రామానికి చెందిన ఏ తరుణ అండర్ 19జూనియర్ కళాశాల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం పట్ల జిల్లా ఇంటర్ విద్యాధికారి జి జగన్మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు.గత నెల 23న కళాశాల స్థాయి బాలికల కబడ్డీ పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరచడం వలన రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిందని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఇల్లందుల సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 23నుండి రంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు తరపున ఆడనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం హర్షం జనార్ధన్ రవికుమార్ గోవర్ధన్ రెడ్డి, మహేందర్, కృష్ణమోహన్ మమత అనిత స్వరూప రాణి కవిత లైబ్రేరియన్ చంద్రశేఖర్ జూనియర్ అసిస్టెంట్ వలి పాషా ఆఫీస్ సబార్డినేట్ తిరుపతి విద్యార్థిని విద్యార్థులు తరుణను అభినందించారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆద్వర్యంలో పాలబిషేకం

**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**

తిమ్మాపూర్ మండలం లోని అలుగునూర్ చౌరస్తా వద్ద డివిజన్ అధ్యక్షుడు తమ్మనవేని రమేష్ ఆద్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్, మనకొండూర్ నియోజక వర్గ ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు శుక్రవారం రోజున పాలాభిషేకం చేసినారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలకు ఇస్తానన్న ఆరు గ్యారంటీలలో భాగంగా రైతులకు రుణమాఫీ తో పాటు సన్నవడ్లకు ఐదు వందల రూపాయల బోనస్ ఇస్తున్న తరుణంలో మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేసారు, ప్రతిపక్షాలు ప్రభుత్వం పై ఎన్ని కుట్రలు చేస్తున్న రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుస్తూ ప్రజాపాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదగోని లక్ష్మి నారాయణ గౌడ్, డీ సి సి కార్యాలయ ఇన్చార్జి గోపు మల్లారెడ్డి,కాంగ్రెస్ నాయకులు పొలురాము,రమేష్,తదితరులుపాల్గొన్నారు

# ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోండి

**డిప్యూటీ సీఎం భట్టికి రాసురి మల్లిఖార్జున్ విజ్ఞప్తి**

**ప్రజాభూమి ప్రతినిధి, బెజ్జంకి:**



బెజ్జంకిలోని సర్వే నెంబర్961,962 లోని ప్రభుత్వ భూమిని ధరణి లోని లొసుగులని ఆసరాగా చేసుకుని 35 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంత మంది వ్యక్తులు యథేచ్చగా కబ్జా చేశారని, ఈ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కాంగ్రెస్ నాయకుడు రాసురి మల్లికార్జున్ విజ్ఞప్తి చేశారు.మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని అధికారులు తిరిగి స్వాధీనం చేసుకున్నారని, అయినా ఆ భూమి ఇంకా కబ్జా దారుల ఆధీనంలో ఉందని ఈ భూమిని తిరిగి ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుని ఆ భూమిలో ప్రభుత్వ పాఠశాల, కలశాల పాలిటెక్నిక్ కళాశాల, నిర్మాణాలు చేపట్టాలని రాసురి మల్లిఖార్జున్ భట్టి విక్రమార్కను విజ్ఞప్తి చేశారు గత ప్రభుత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలనే కారణంతో అకారణంగా పెండింగులో పెట్టిన ఎస్సి కార్పొరేషన్ సబ్సిడీ నిధులు విడుదల చేసి నిరుపేద లబ్ధిదారులకు న్యాయం చేయాలని, రిజిస్ట్రేషన్ కోసం ధరణి లో సాంకేతిక కారణాల వల్ల రిజిస్ట్రేషన్ రద్దు అయ్యిందని ఆ డబ్బులు రైతులకు తిరిగి ఇవ్వాలని ఆర్టిఐ ప్రచార కమిటీ చైర్మన్ రాసూరి మల్లికార్జున్ డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కని కోరగా సానుకూలంగా స్పందించారని త్వరలోనే సమస్యలు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారని ఆర్టిఐ ప్రచార కమిటీ చైర్మన్ రాసూరి మల్లికార్జున్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాంకాల ప్రవీణ్ కుమార్ కుక్కల పర్శరాం తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలపై చర్యలేవీ..?

**ప్రజాభూమి ప్రతినిధి, జగిత్యాల:**



జగిత్యాల పురపాలికలో వరుసగా వెలుగు చూస్తున్న అక్రమాలపై చర్యలు చేపట్టడంలో జాప్యం జరుగుతోంది. ఇటీవల నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన కార్మిక నియామకాలపై ఏకంగా కౌన్సిలర్లే కలెక్టర్, సీడీఎంఏకు ఫిర్యాదు చేయడంతో అధికారుల్లో గుబులు మొదలైంది. చేసిన తప్పుల్ని ఎలా దిద్దుకోవాలో తెలియక కిందిస్థాయివారిపై ఒత్తిడి చేస్తున్నారు. తాజాగా రూ.45 లక్షలతో కొనుగోలు చేసి ఏడాదిగా పక్కనబెట్టిన స్వీపింగ్‌యంత్రాన్ని వెంటనే నిర్వహణలోకి తీసుకురావాలని సీడీఎంఏ అక్టోబరు 26న తాఖీదులు జారీ చేసింది. మరోవైపు పారిశుద్ధ్య కార్మికుల అక్రమ నియామకాలపై అధికారులకు కమిషనర్ చిరంజీవి ఈ నెల 14న మెమో జారీ చేశారు. వీటన్నింటిపైనా అధికారుల వద్ద స్పష్టమైన సమాధానం లేకపోవడంతో ఉన్నతాధికారులు చర్యలకు వెనుకాడుతున్నారు.

**నియామకాల్లో బాధ్యులెవరు..?**

నాలుగు నెలల కిందట కలెక్టర్, పురపాలక ఆమోదం లేకుండా ఏకంగా 12 మంది పారిశుద్ధ్య ఒప్పంద కార్మికులను నియమించిన తీరును ఇటీవల 'ఈనాడు' వెలుగులోకి తెచ్చింది. ఒక్కొక్కరి నుంచి రూ.1.50 లక్షలు తీసుకుని కొందరు కార్మికులకు బాధ్యతలు అప్పగించారు. ఈ విషయంపై కొందరు కౌన్సిలర్లు నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నియామకాల్ని రద్దు చేయాలని కలెక్టర్‌కు విన్నవించారు. సీడీఎంఏకు సైతం ఫిర్యాదు చేయడంతో కార్మికుల వేతనాల దస్త్రాన్ని కమిషనర్ చిరంజీవి సైతం పక్కన పెట్టారు. గతంలో పనిచేసిన ఒకరిద్దరు కమిషనర్లు సైతం కార్మికుల నియామక అంశానికి వ్యతిరేకించిన సందర్భాలున్నాయి. తాజాగా కమిషనర్ సంబంధిత అధికారులకు ఈ నెల 14న మెమో జారీ చేశారు. పాతవారి స్థానంలో కొత్తవారిని ఎందుకు తీసుకోవాల్సి వచ్చింది.. ఏ రకంగా నియామకాలు చేపట్టారు.. తదితర అంశాలకు 5 రోజుల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో నూతనంగా నియమించినవారికి పనిచేసిన కాలంలో వేతనాలు చెల్లించి దీనిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కమిషనర్‌కు మౌఖిక ఆదేశాలు జారీచేసినట్లు సమాచారం.

**మరమ్మతుకు రూ.12 లక్షలు..**

పట్టణ ప్రగతి నిధుల నుంచి మూడేళ్ల కిందట రూ.45 లక్షలతో కొనుగోలు చేసిన స్వీపింగ్ యంత్రం ఏడాది తిరగకముందే సాంకేతిక పరమైన మరమ్మతులతో మూలన పడింది. గతేడాది బల్దియా అధికారులు రూ.12 లక్షలు మరమ్మతుకు ఖర్చు చేసినట్లు చూపినా ఇప్పటి వరకూ రోడ్డెక్కకపోవడం గమనార్హం. కొత్తబస్టాండు నీళ్లట్యాంకు వద్ద వృథాగా ఉన్న స్వీపింగ్ యంత్రాన్ని వెంటనే నిర్వహణలోకి తీసుకురావాలని సీడీఎంఏ అధికారులను ఆదేశించినా ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

# పేలిన ఎలక్ట్రిక్ బైక్ బ్యాటరీ

**ప్రజాభూమి ప్రతినిధి, జగిత్యాల:**



ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనం బ్యాటరీ పేలి ఇంటికి మంటలు అంటుకున్న సంఘటన జగిత్యాల జిల్లా జగిత్యాల గ్రామీణ మండలం బాలపల్లిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలపల్లి గ్రామానికి చెందిన రైతు బేతి తిరుపతి రెడ్డి జగిత్యాలలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం కొనుగోలు చేశారు. రోజు ఛార్జింగ్ పెడుతూ వాహనాన్ని వినియోగిస్తున్నారు. రోజులాగే గురువారం ఉదయం ఇంటి ముందు ఛార్జింగ్ పెట్టి సమీపంలోని తోటలోకి వెళ్లారు. కొద్దిసేపటికి మంటలు వ్యాపించగా స్థానికులు తిరుపతిరెడ్డికి సమాచారం అందించారు. హుటాహుటిన ఇంటికి చేరేలోపే మంటలు భారీగా ఎగిసిపడ్డాయి. వాహనంలో ఉంచిన రూ.1.90 లక్షల నగదు, ఆధార్, పాన్‌కార్డు, సామగ్రి కాలిపోయినట్లు బాధితుడు పేర్కొన్నారు.



## గౌడ సంఘం మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం :**

గన్నేరువరం మండల కేంద్రము లో శుక్రవారం వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు , కులస్తులు కలిసి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బుర్ర తిరుపతి గౌడ్ , ఉపాధ్యక్షులుగా న్యాలపట్ల రవి గౌడ్, బట్టు మునిరాజ్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శిగా బుర్ర కనకయ్య గౌడ్, కోశాధికారిగా బుర్ర రాజ్ కోటి గౌడ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ గా బుర్ర శ్రీధర్ గౌడ్ సహాయ కార్యదర్శిగా బొమ్మ సదశిక్ గౌడ్, పొన్నం శ్రీనివాస్ గౌడ్ ,ముఖ్య సలహాదారునిగా అటికం శ్రీనివాస్ గౌడ్ , బుర్ర లక్ష్మీరాజం గౌడ్ లను మరియు ఇతర కార్యవర్గం సభ్యులను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు కులస్తులు పాల్గొన్నారు.



## గర్భిణీ స్త్రీ లు పౌష్టికాహారం తీసుకోవాలి

**అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ**

**ప్రజా భూమి ప్రతినిధి, గన్నేరువరం :**

గన్నేరువరం మండల పరిధిలోని ఖాసీంపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రాల్లో శుక్రవారం సభ నిర్వహించారు . ఈసందర్భంగా మండల ప్రత్యేక అధికారి రామానుజాచార్యులు మాట్లాడుతూ పిల్లల పోషణ, ఆరోగ్యం గురించి తల్లులు శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారం గురించి వివరించారు .మరియు అంగన్వాడి సెంటర్లో పిల్లలకి ఆటపాటలతో చెప్పే చదువు మరియు అక్షరాభ్యాసం అన్నప్రాసన నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ , ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇస్రాత్ సుల్తానా , అంగన్వాడీ టీచర్లు , పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం, ఆశా వర్కర్, తల్లులు , తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీ అభిషేక్ మొహంతి

**ప్రజాభూమి ప్రతినిధి, చిగురుమామిడి :**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సందర్శించారు.హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు.వారికి కేటాయించాబడిన విధుల గురించి తెలుసుకున్నారు. వివిధ నేరాల్లో పట్టుబడి పోలీసు స్టేషన్ ఆధీనంలో ఉన్న వాహనాల గురించి అడిగి,వాటిని తొలగించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు.వాటికి గల కారణాలు తెలుసుకున్నారు.త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు.విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ,స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో, గ్రామాల్లో, వార్డుల్లో వీధి రౌడీలుగా చలామణి అవుతూ సామాన్య ప్రజలను బెదిరింపులకు గురిచేసినా,ప్రజల తరుచూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని గుర్తించి వారిపై రౌడీ షీట్లు తెరవాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సూచించారు.రోడ్డు ప్రమాదాల పై చర్చించారు.తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు.గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం, పేకాట ఆడేవారిని గుర్తించి పట్టుకోవడం వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ స్వామి ,ఎస్సై రాజేష్‌లతోపాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కంది తిరుపతిరెడ్డి నియామకం

* చిగురుమామిడి మండలం నుండి ముగ్గురికి డైరెక్టర్లుగా అవకాశం..
* పేద రైతు బిడ్డకు చైర్మన్ గా అవకాశం రావడం పట్ల పెద్ద ఎత్తున అభినందనలు..
* అంచలంచెలుగా ఎదిగిన తిరుపతిరెడ్డి..

**ప్రజాభూమి ప్రతినిధి, చిగురుమామిడి:**





సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు,సుందరగిరి గ్రామానికి చెందిన కంది తిరుపతిరెడ్డిని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల చిగురుమామిడి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వైస్ చైర్మన్ గా హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,తోటపల్లి గ్రామానికి చెందిన బంక చందును నియమించారు.చిగురుమామిడి మండలం నుండి ఓరుగంటి భారతిదేవి(సుందరగిరి), మహమ్మద్ కుతుబుద్దీన్(ముదిమాణిక్యం),బొడిగే పరశురాములు(ఇందుర్తి)లతోపాటు మార్కెట్ కమిటీ పరిధిలోని హుస్నాబాద్,అక్కన్నపేట మండలాల నుండి మరికొంతమందికి డైరెక్టర్లుగా అవకాశం కల్పించారు.30సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ఉంటు ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్న కంది తిరుపతి రెడ్డి సేవలను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించింది.గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంత్రి పొన్నం ప్రభాకర్ కు చిగురుమామిడి మండలం నుండి అత్యధిక మెజారిటీని ఇవ్వడంలో కంది తిరుపతి రెడ్డి కృషి మరువలేనిదని చెప్పవచ్చు. హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ప్రతిసారి హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన వారికే ఆనవాయితీగా ఇచ్చేవారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు నమ్మినబంటుగా ఉంటు,మంత్రి గెలుపులో క్రియాశీలక పాత్ర పోషించిన చిగురుమామిడి మండలానికి చెందిన కంది తిరుపతి రెడ్డికి ఇవ్వడం పట్ల సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున అభినందనలు వెలువెత్తుతున్నాయి.కంది తిరుపతిరెడ్డి నెహ్రూ యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా గ్రామస్థాయిలో పనిచేసి, కాంగ్రెస్ పార్టీ ప్రచార దళ్ కన్వీనర్ గా, యువజన కాంగ్రెస్ నాయకుడిగా సైతం పని చేశారు.సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా ఆలయ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేసి భక్తుల మన్ననను పొందారు.గ్రామపంచాయతీలో వార్డు మెంబర్ గా గ్రామఅభివృద్ధికి పాటుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో ప్రతిపక్షంలోనూ 6సంవత్సరాలుగా మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు చిగురుమామిడి మండలంలో పార్టీ శ్రేణులకు తిరుపతి రెడ్డి ఎల్లవేళలా అండగా ఉంటూ కష్టనష్టాల్లో తోడుగా నిలిచారు.పార్టీ నియమాలకు కట్టుబడి ఉండి,క్రమశిక్షణ కలిగిన సీనియర్ కార్యకర్తగా కంది తిరుపతిరెడ్డి వ్యవహరించారు. కంది తిరుపతిరెడ్డి పార్టీకి చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం ఆయనకు హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చింది. చిగురుమామిడి మండలానికి చెందిన ఒక పేద రైతు బిడ్డకు హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ రావడం పట్ల కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తనను నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. వ్యవసాయ మార్కెట్లో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా, రైతుల అభివృద్ధికి రైతుల పక్షాన నిలబడతానని తిరుపతిరెడ్డి తెలిపారు.మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని తిరుపతిరెడ్డి తెలిపారు.

# కేఎల్ రాహుల్ ఔట్ వివాదం.. 'చెత్త అంపైరింగ్' అంటూ మాజీల విమర్శలు

ఆస్ట్రేలియాతో (AUS vs IND) పెర్త్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో టీమ్ఇండియా (Team India) ఆధిపత్యం చలాయించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ 150 పరుగులకే ఆలౌటైంది. బంతితో మాత్రం టీమ్ఇండియా అదరగొట్టింది. బుమ్రా (4/17), సిరాజ్ (2/17) ఆసీస్‌ను దెబ్బకొట్టారు. హర్షిత్ రాణా ఒక వికెట్ పడగొట్టాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ 7 వికెట్ల నష్టానికి 67 పరుగులు చేసింది. అలెక్స్ కెరీ (19), మిచెల్ స్టార్క్ (6) క్రీజులో ఉన్నారు. ఈ మ్యాచ్‌లో భారత ఓపెనర్ కేఎల్ రాహుల్ (26; 74 బంతుల్లో) ఔట్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఓ పొరపాటు నిర్ణయంతో భారత్ అతడి వికెట్‌ను నష్టపోవాల్సి వచ్చింది. ఇన్నింగ్స్ 23వ ఓవర్‌లో రెండో బంతిని మిచెల్ స్టార్క్ సంధించాడు. ఆఫ్‌సైడ్ వచ్చిన బంతిని ఆడేందుకు రాహుల్ (KL Rahul) ప్రయత్నించాడు. ఆసీస్ ఆటగాళ్లు క్యాచ్ ఔట్ కోసం అప్పీలు చేశారు. ఫీల్డ్ అంపైర్ మాత్రం బంతిని బ్యాట్ తాకలేదనే అభిప్రాయంతో ఔట్ ఇవ్వలేదు. వెంటనే ఆస్ట్రేలియా డీఆర్ఎస్ తీసుకుంది.

సమీక్షలో బ్యాట్‌ను తాకినట్లు స్పష్టత లేదు. అదే సమయంలో ప్యాడ్‌ను బ్యాట్ తాకడంతో స్పైక్స్ వచ్చాయి. అవి రెండూ ఒకేసారి వచ్చాయా? లేదా? అనేది చెప్పలేని పరిస్థితి. సమీక్షలో థర్డ్ అంపైర్ కోరిన యాంగిల్స్‌లో ఫుటేజీ ఇవ్వలేదు. దీంతో కొన్ని యాంగిల్స్‌లో మాత్రమే పరిశీలించి కేఎల్ ఔట్ అయినట్లు థర్డ్ అంపైర్ ప్రకటించాడు. ఇప్పుడిదే పెద్ద వివాదాస్పదంగా మారింది. థర్డ్ అంపైర్ పూర్తిగా చెక్ చేయకుండానే నిర్ణయాన్ని వెలువరించడం సరైంది కాదంటూ అభిమానులతో పాటు భారత మాజీలు విమర్శిస్తున్నారు. 'ఆ సమయంలో ఫ్రంట్ ఆన్ యాంగిల్ అందుబాటులో లేదు? ఆన్ ఫీల్డ్ అంపైర్ నిర్ణయం నాటౌట్. ఈ నిర్ణయాన్ని సరైనది కాదనడానికి కచ్చితమైన ఆధారాలు ఉన్నాయా? బ్యాట్ ప్యాడ్‌ను తాకినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. అప్పుడు అల్ట్రాఎడ్జ్‌లో రెండు స్పైక్స్ ఎందుకు ఉండకూడదు? థర్డ్ తెలివి తక్కువ నిర్ణయం తీసుకున్నాడు' అని భారత మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా ఎక్స్ (ట్విటర్) వేదికగా విమర్శించాడు. 'నేను ఇప్పటికీ దీన్ని గుర్తించడానికి ప్రయత్నిస్తున్నాను. టెస్ట్ మ్యాచ్ ప్రారంభమైనప్పుడు మన వద్ద మిలియన్ కెమెరాలు ఉన్నాయి. కేఎల్ రాహుల్ ఔటా? కాదా అని తెలుసుకునేందుకు కెమెరాలు అందుబాటులో ఉండవు. ఇది ఆశ్చర్యకరంగా ఉంది' అని టీమ్ఇండియా మాజీ స్పిన్నర్ మురళీ కార్తిక్ పోస్టు పెట్టాడు. 'థర్డ్ అంపైర్ అడిగిన యాంగిల్‌ను వారు ఇవ్వలేదు. అతనికి స్పష్టంగా తెలియకపోతే మరొక యాంగిల్‌ను అడగాల్సింది. కచ్చితంగా తెలియనప్పుడు ఆన్ ఫీల్డ్ అంపైర్ ఇచ్చిన నాటౌట్ తప్పని ఎలా నిర్ణయిస్తాడు. సాంకేతికతను సరిగ్గా వినియోగించుకోవడం లేదు. సరైన ప్రోటోకాల్ అనుసరించట్లేదు. కేఎల్ రాహుల్ బలంగా పోరాడాడు' అని మాజీ ఓపెనర్ వసీం జాఫర్ ఎక్స్‌లో పేర్కొన్నాడు.





## తొలి టెస్టు లంచ్ బ్రేక్.. కేఎల్ రాహుల్ మినహా టాప్ ఆర్డర్ విఫలం

బోర్డర్ గావస్కర్ (ట్రోఫీ) తొలి టెస్టులో భారత టాప్ ఆర్డర్ మరోసారి విఫలమైంది. కేఎల్ రాహుల్ (26: 74 బంతుల్లో 3 ఫోర్లు) మినహా మిగతా బ్యాటర్లు తేలిపోయారు. యశస్వి జైస్వాల్ (0), దేవదత్ పడిక్కల్ (0) డకౌట్ కాగా.. విరాట్ కోహ్లి (5) స్వల్ప స్కోరుకే వెనుదిరిగాడు. ప్రస్తుతం లంచ్ బ్రేక్ సమయానికి భారత్ 4 వికెట్ల నష్టానికి 51 పరుగులు చేసింది. క్రీజ్‌లో రిషభ్ పంత్ (10*) ధ్రువ్ జురెల్ (4) ఉన్నారు. ఆసీస్ పేసర్లు మిచెల్ స్టార్క్ 2, జోష్ హేజిల్‌వుడ్ 2 వికెట్లు పడగొట్టారు.

**కేఎల్ ఒక్కడే కాస్త..**

టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ పరుగులేమీ చేయకుండా ఔటయ్యాడు. అనంతరం దేవదత్ పడిక్కల్ వచ్చాడు. గిల్ స్థానంలో వచ్చిన పడిక్కల్ క్రీజ్‌లో కుదురుకునేందుకు ప్రయత్నించాడు. ఆసీస్ పదునైన బౌలింగ్ ముందు పడిక్కల్ నిలవలేకపోయాడు. 23 బంతులు ఎదుర్కొన్నప్పటికీ పరుగుల ఖాతా మాత్రం తెరవలేదు. ఆ తర్వాత విరాట్ కోహ్లి కాస్త ఆత్మవిశ్వాసంతో ఆడినట్లు కనిపించాడు. కానీ, బౌన్సర్‌ను అర్థం చేసుకోలేకపోయిన కోహ్లి వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఓ వైపు వికెట్లు పడుతున్నా కేఎల్ మాత్రం పరుగులు రాబట్టాడు. కానీ, వివాదాస్పద నిర్ణయంతో పెవిలియన్‌కు చేరాల్సి వచ్చింది.

## ఆసీస్‌తో తొలి టెస్టు.. గిల్ గాయంపై బీసీసీఐ అప్‌డేట్

బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా పెర్త్ వేదికగా ఆస్ట్రేలియా భారత్ జట్ల మధ్య తొలి టెస్టు ప్రారంభమైంది. టీమ్ఇండియా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. తుది జట్టులో కొత్త కుర్రాళ్లు నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణాకు అవకాశం దక్కింది. వేలికి అయిన గాయం నుంచి కోలుకుంటాడని భావించిన గిల్‌కు మేనేజ్‌మెంట్ విశ్రాంతి ఇచ్చింది. దీంతో అతడి గాయం తీవ్రతపై అభిమానుల్లో ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో బీసీసీఐ అప్‌డేట్ ఇచ్చింది.

"శుభ్‌మన్ గిల్ వేలికి గాయమైంది. వాకాలో వార్మప్ మ్యాచ్ సందర్భంగా గాయపడ్డాడు. పూర్తిగా కోలుకోకపోవడంతో అతడిని తొలి టెస్టుకు ఎంపిక చేయలేదు. బీసీసీఐ వైద్య బృందం నిరంతరం అతడి పరిస్థితిని గమనిస్తూనే ఉంది" అని బీసీసీఐ వెల్లడించింది.

**ఇద్దరు సారథులు బౌలర్లే..**

పెర్త్ టెస్టుకు ఓ అరుదైన ఘనత దక్కింది. 1947 తర్వాత తొలిసారి ఇరు జట్ల సారథులూ బౌలర్లే కావడం ఇదే ప్రథమం. భారత జట్టుకు జస్‌ప్రీత్ బుమ్రా.. ఆసీస్‌కు ప్యాట్ కమిన్స్ కెప్టెన్లుగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. రోహిత్ గైర్హాజరీలో బుమ్రాకు జట్టు పగ్గాలు దక్కాయి

# అదరగొట్టిన బుమ్రా, సిరాజ్..

## ఆసీస్ ఏడు వికెట్లు డౌన్.. తొలి రోజు ముగిసిన ఆట

బోర్డర్‌గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టు మొదటి రోజు టీమ్ఇండియాదే పైచేయి. బ్యాటింగ్‌లో భారత్ నిరాశపరిచినా బౌలింగ్‌లో అదరగొట్టింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ 150 పరుగులకు ఆలౌటైంది. అరంగేట్ర ఆటగాడు నితీశ్ కుమార్ రెడ్డి (41) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ ఆరంభించిన ఆస్ట్రేలియాకు భారత పేసర్లు ఆరంభం నుంచే వరుస షాక్‌లు ఇచ్చారు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ 7 వికెట్ల నష్టానికి 67 పరుగులు చేసింది. అలెక్స్ కెరీ (19), మిచెల్ స్టార్క్ (6) క్రీజులో ఉన్నారు. నాథన్ మెక్‌స్వీనీ (10), ఉస్మాన్ ఖవాజా (8), స్టీవ్ స్మిత్ (0)లను బుమ్రా స్వల్ప వ్యవధిలో ఔట్ చేసి ఆసీస్‌ను గట్టిదెబ్బతీశాడు. బుమ్రా (4/17), సిరాజ్ (2/17), హర్షిత్ రాణా ఒక వికెట్ పడగొట్టారు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో ఇంకా 83 పరుగుల వెనుకంజలో ఉంది. ఓపెనర్ మెక్‌స్వీనీని బుమ్రా వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. తొలుత అంపైర్ నాటౌట్ ఇవ్వగా.. భారత్ డీఆర్ఎస్ తీసుకుంది. సమీక్షలో అతను ఔటైనట్లు తేలింది. బుమ్రా కాసేపటికే వరుస బంతుల్లో ఉస్మాన్ ఖవాజా, స్టీవ్ స్మిత్‌ను పెవిలియన్‌కు పంపాడు. అద్భుతమైన బంతికి ఖవాజా స్లిప్‌లో కోహ్లికి దొరికిపోగా.. స్మిత్ ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. అతను కనీసం సమీక్ష కూడా తీసుకోకుండానే పెవిలియన్‌కు వెళ్లిపోయాడు. డేంజరస్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ (11)ను అరంగేట్ర ఆటగాడు హర్షిత్ రాణా క్లీన్‌బౌల్డ్ చేశాడు. తర్వాత సిరాజ్ కూడా ఊపందుకున్నాడు. అతడి బౌలింగ్‌లో మిచెల్ మార్ష్ (6) స్లిప్‌లో కేఎల్ రాహుల్‌కు చిక్కాడు. తొలుత అంపైర్లకు క్యాచ్‌పై అనుమానం ఉన్నప్పటికీ.. రివ్యూలో సరైందిగా తేలింది. క్రీజులో పాతుకుపోయిన మార్నస్ లబుషేన్ (2; 52 బంతుల్లో)ను సిరాజ్ ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపాడు. కొద్దిసేపటికే ఆసీస్ కెప్టెన్ కమిన్స్ (3).. బుమ్రా బౌలింగ్‌లో వికెట్ కీపర్ పంత్‌కు క్యాచ్ ఇచ్చాడు. భారత బ్యాటర్లలో నితీశ్ కాకుండా.. పంత్ (37), కేఎల్ రాహుల్ (26), ధ్రువ్ జురెల్ (11) మాత్రమే రెండంకెల స్కోరు సాధించారు. యశస్వి జైస్వాల్, దేవదత్ పడిక్కల్ డకౌట్‌గా పెవిలియన్‌కు చేరారు. విరాట్ కోహ్లి (5), సుందర్ (4), హర్షిత్ రాణా (7), బుమ్రా (8) విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లు జోష్ హేజిల్ వుడ్ (4/29), కమిన్స్ (2/14), మార్ష్ (2/12), స్టార్క్ (2/14) సత్తా చాటారు.



# వేటాడేస్తారా?

ఒత్తిడిలో ఉన్న టీమ్ఇండియా బోర్డర్‌గావస్కర్ ట్రోఫీ ఆరంభ పోరుకు సిద్ధమైంది. ఆతిథ్య ఆస్ట్రేలియాతో శుక్రవారం నుంచే తొలి టెస్టు. ఆసీస్‌లో గత రెండు సిరీస్‌లు గెలిచినా.. భారత్ ఎలాంటి అంచనాలు లేకుండా బరిలోకి దిగుతోంది. స్వదేశంలో, అనుకూల పరిస్థితుల్లో ఆడుతోన్న ఆస్ట్రేలియాను ఓడించడం మన జట్టుకు పెను సవాలే. కంగారూ జట్టు ప్రతీకారం తీర్చుకోవాలనే పట్టుదలతో ఉంది. రోహిత్ గైర్హాజరీలో ఈ మ్యాచ్‌లో భారత్‌కు బుమ్రా నాయకత్వం వహించనున్నాడు. ప్రతికూలతలను అధిగమించేనా..: సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్‌కు గురికావడం టీమ్ఇండియాకు పెద్ద షాక్. అది జట్టు నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసిందనడంలో సందేహం లేదు. అసలే పేలవ ఫామ్‌తో సతమతమవుతోన్న భారత్‌కు రోహిత్ గైర్హాజరీ (తొలి టెస్టుకు), కీలక పేసర్ షమి లేకపోవడం, గాయంతో గిల్ ఈ మ్యాచ్‌కు దూరంగా కావడం పెద్ద ఎదురుదెబ్బ. జట్టులో అనుభవం కూడా తక్కువే. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియాపై అద్భుతమైన రికార్డున్న సీనియర్ బ్యాటర్ కింగ్ కోహ్లిపై పెద్ద బాధ్యతే ఉంది. కానీ పరుగుల వేటలో ఈ ఏడాది అతడి రికార్డేమీ బాగాలేదు. 2024లో 10 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 22.72 సగటుతో పరుగులు చేశాడు. బహుశా ఆసీస్‌లో చివరి టెస్టు సిరీస్ ఆడుతోన్న కోహ్లి.. ఈ పరిస్థితుల్లో ఎలాంటి ప్రదర్శన చేస్తాడన్నది ఆసక్తికరం.

మరో సీనియర్ ఆటగాడు కేఎల్ రాహుల్‌పై () కూడా అందరి కళ్లూ ఉన్నాయి. ఫామ్‌లో లేని అతడికి ఈ సిరీస్ ఎంతో ముఖ్యమైంది. జైస్వాల్‌తో కలిసి అతడు ఇన్నింగ్స్ ఆరంభించే అవకాశముంది. దేవ్‌దత్ పడిక్కల్ మూడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగనున్నాడు. ఇక వికెట్‌కీపర్ బ్యాటర్‌పై పంత్‌పై మంచి అంచనాలే ఉన్నాయి. గతంలో ఆసీస్‌లో) అద్భుత ఇన్నింగ్స్‌లు ఆడిన అతడు.. ఇప్పుడు కూడా ఫామ్‌లో ఉన్నాడు. తనదైన శైలిలో ఆడితే సిరీస్‌లో చాలా కీలకమవుతాడు. భారత్‌ఎ తరఫున ఆస్ట్రేలియాఎపై అదరగొట్టిన వికెట్‌కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ బ్యాటర్‌గా తుది జట్టులోకి వచ్చే అవకాశముంది. ఇక బౌలింగ్‌లో కెప్టెన్ బుమ్రానే భారత్‌కు అతి పెద్ద బలం. ఆసీస్‌లో గొప్ప రికార్డున్న అతడు ఈసారి కూడా చెలరేగుతాడని జట్టు ఆశిస్తోంది. ఆసీస్ ఉత్సాహంగా..: సొంతగడ్డపై ఆస్ట్రేలియా ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. అయితే ఆ జట్టుకూ బ్యాటింగ్‌లో సమస్యలున్నాయి. 2023 25 డబ్ల్యూటీసీ చక్రంలో సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ సగటు 36 మాత్రమే. అతడి కెరీర్ సగటు 56పైనే. దాదాపు 50 సగటు కలిగిన మరో కీలక బ్యాటర్ లబుషేన్ గత రెండేళ్ల సగటు 30 కంటే తక్కువే.

ట్రావిస్ హెడ్ కూడా టెస్టుల్లో గొప్పగా ఫామ్‌లో లేడు. కానీ స్వదేశంలో ఆడుతున్న వాళ్లు ఎప్పుడైనా ఫామ్‌లోకి రాగలరు. ఓపెనర్ ఖవాజా నిలకడ కంగారూలకు సానుకూలాంశం. కొత్త ఆటగాడు మెక్‌స్వీనీతో కలిసి అతడు ఆసీస్ ఇన్నింగ్స్‌ను2024) ఆరంభించనున్నాడు. అయితే ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియా ప్రధాన బలం బౌలింగే అనడంలో సందేహం లేదు. కెప్టెన్ కమిన్స్, మిచెల్ స్టార్క్, హేజిల్‌వుడ్, ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్‌లతో అత్యంత బలంగా కనిపిస్తోన్న కంగారూ పేస్ ఎటాక్‌ను ఎదుర్కోవడం భారత బ్యాటర్లకు పెద్ద పరీక్షే. లైయన్ రూపంలో నాణ్యమైన స్పిన్నర్ కూడా ఆస్ట్రేలియాకు ఉన్నాడు.

## చైనా మాస్టర్స్.. సెమీ ఫైనల్లో అడుగుపెట్టిన సాత్విక్‌చిరాగ్ జోడీ

చైనా మాస్టర్స్ ప్రపంచ టూర్ సూపర్ 750 టోర్నీలో భారత డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి అదరగొడుతున్నారు. ఈ ద్వయం శుక్రవారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్‌లో 2116, 2119తో కిమ్ ఆస్ట్రప్, అండర్స్ స్కారప్ రాస్ముస్సేన్ (డెన్మార్క్) జంటపై విజయం సాధించింది. వరల్డ్ నంబర్ 2 అయిన డెన్మార్క్ జోడీని భారత జంట 47 నిమిషాల్లోనే చిత్తు చేసింది. మొదటి గేమ్‌లో విరామ సమయానికి 118తో నిలిచిన సాత్విక్ చిరాగ్ జోడీ.. ఆధిక్యాన్ని 1610కి పెంచుకుంది. తర్వాత కూడా అదే జోరు కొనసాగించి గేమ్‌ని చేజిక్కించుకుంది. రెండో గేమ్ మాత్రం హోరాహోరీగా సాగింది. ఒక దశలో స్కోరు 88తో ఉండగా.. విరామ సమయానిక భారత జోడీ 1110 ఆధిక్యాన్ని సాధించింది. తర్వాత కూడా ప్రత్యర్థి జంట నుంచి ప్రతిఘటన ఎదురైనా భారత ద్వయం చివర వరకు పట్టు సడలించకుండా గేమ్‌ను సొంతం చేసుకుని మ్యాచ్‌ను ముగించింది.






# 'మిస్టర్ 360' రిషభ్ పంత్.. కమిన్స్ బౌలింగ్‌లో అదిరే సిక్స్!

బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా, భారత జట్ల మధ్య మొదటి టెస్టు జరుగుతోంది. రిషభ్ పంత్ మరోసారి తన వైవిధ్యమైన షాట్లను ప్రదర్శించాడు. ఫాస్ట్ బౌలర్ కమిన్స్ వేసిన బంతిని ఫైన్‌లెగ్ దిశగా కొట్టిన విధానం అద్భుతమనే చెప్పాలి. రిషభ్ పంత్ (360 డిగ్రీల కోణంలో స్వీప్ చేస్తున్నట్లుగా బౌండరీ లైన్‌ను బంతిని దాటించాడు. భారత ఇన్నింగ్స్‌లో అదే తొలి సిక్స్ కావడం గమనార్హం. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా 150 పరుగులకు ఆలౌటైంది. నితీశ్‌రెడ్డి (41)తోపాటు రిషభ్ పంత్ (37), కేఎల్ రాహుల్ (26) మాత్రమే రాణించారు.

**ఏ ఫ్రాంచైజీకి వెళ్తున్నావు? రిషభ్ పంత్‌తో నాథన్ లైయన్**

స్పిన్నర్ నాథన్ లైయన్ బౌలింగ్‌లో భారత బ్యాటర్లు పంత్ నితీశ్ బౌండరీలను బాదారు. ఆ జోడీ లయను దెబ్బతీసేందుకు లైయన్ ప్రయత్నించాడు. ఈ క్రమంలో పంత్, లైయన్ మధ్య ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది. ఇది స్టంప్స్ మైక్‌లో రికార్డు కావడంతో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇదంతా ఐపీఎల్ మెగా వేలం గురించి కావడం గమనార్హం. దిల్లీ క్యాపిటల్స్ పంత్‌ను రిటైన్ చేసుకోకపోవడంతో అతడు మెగా వేలంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. దానిని ప్రస్తావిస్తూ.. 'ఆక్షన్‌లో ఎవరికి వెళ్తావని అనుకుంటున్నావు?' అని లైయన్ అడిగాడు. అందుకు స్పందిస్తూ.. 'నాకేమీ తెలియదు' అని బదులిచ్చాడు. వచ్చే ఆది, సోమవారాల్లో సౌదీ అరేబియా రాజధాని జెడ్డా వేదికగా ఐపీఎల్ మెగా వేలం జరగనుంది.



# కాల్షియం లోపమా.. రాగులు తినిచూడండి..!



చిరుధాన్యాలకు ఇటీవల విపరీతమైన డిమాండ్ ఏర్పడుతోంది. వాటిలో ఉంటే పోషకాలే ఇందుకు కారణం. ఇక కాల్షియం, ఐరన్ లోపంతో బాధపడేవారు రాగులు తీసుకుంటే ప్రయోజనం ఉంటుందని ఆరోగ్యనిపుణులు సూచిస్తున్నారు. రాగులు తీసుకోవడం వల్ల ఎముక బలం, అనేక విటమిన్లను అందిస్తుంది. ఈ పురాతన ధాన్యం ప్రతి ఒక్కరి ఆహారంలో చేర్చుకుంటే పోషణకు శక్తి కేంద్రంగా ఉంటాయి. రాగులు ముఖ్య ఆరోగ్య ప్రయోజనాల్లో ఒకటి ఎముకల బలాన్ని ప్రోత్సహించే సామర్థ్యం. దీనికి కారణం దాని అధిక కాల్షియం కంటెంట్. ఇది ఆరోగ్యకరమైన ఎముకలను నిర్వహించడానికి.. అలాగే బోలు ఎముకల వ్యాధి వంటి పరిస్థితులను నివారించడానికి అవసరం. మీ ఆహారంలో చిరుధాన్యాలను చేర్చడం వల్ల మీరు ఈ కీలకమైన పోషకాలను తగినంత మొత్తంలో పొందుతారు.కాల్షియంతో పాటు ఐరన్, మెగ్నీషియం, జింక్ వంటి ఇతర ముఖ్యమైన పోషకాలకు ఇవి మంచి మూలం.

రోగనిరోధక వ్యవస్థ మద్దతు, శక్తి ఉత్పత్తి, రక్త కణాల పెరుగుదలతో సహా వివిధ శారీరక విధుల్లో కీలక పాత్ర పోషిస్తాయి. ఇంకా రాగులు అనేది గ్లూటెన్ రహిత ధాన్యం. ఇది గ్లూటెన్ సున్నితత్వాలు లేదా ఉదరకుహర వ్యాధి ఉన్న వ్యక్తులకు అద్భుతమైన ఎంపిక. ఇది డైటరీ ఫైబర్ లో కూడా సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి సహాయపడుతుంది.మీ ఆహారంలో చిరుధాన్యాలను చేర్చడం చాలా సులభం. మీరు రాగి గంజి లేదా జావా, రాగి మాల్ట్, రాగి దోశలు ఇలా అనేక వివిధ రకాల వంటకాలను తయారు చేయడానికి దీనిని ఉపయోగించవచ్చు. దీని తేలికపాటి రుచి, బహుముఖ ప్రయోజనాలు దీనిని ఏదైనా భోజనానికి గొప్ప అదనంగా చేస్తాయి. కాబట్టి వారంలో కనీసం 2 రోజులైనా రాగులతో తయారు చేసిన ఆహార పదార్థాలను తీసుకొనేందుకు ప్రయత్నం చేయండి.





# ఎగ్ చాట్.. టేస్టీ అండ్ హెల్దీ

తక్కువ ఖర్చుతో అధికంగా ఆరోగ్య ప్రయోజనాలు ఇచ్చే ఫుడ్ ఏదైనా ఉందంటే అది ఎగ్ మాత్రమే. గుడ్డు చిన్నపిల్లలకు, పెద్దవాళ్లకు అన్ని వయసుల వాళ్లకు ఆరోగ్యదాయకం. స్త్రీలకు, రోగ పీడితులకు సైతం బెస్ట్ ఫుడ్. అందుకే డాక్టర్లు గుడ్డును మంచి ఫుడ్ అని చెబుతుంటారు. నేరుగా గుడ్డును ఉడకబెట్టుకొని తినొచ్చు. అలా కాకుండా ఎగ్ ను కాస్త వెరైటీగా.. పిల్లలు ఇష్టపడేలా ఎలా తయారు చేసుకోవాలో ఈ కథనంలో తెలుసుకుందాం.. గుడ్డుతో చేసే అద్భుతమైన స్నాక్స్‌లో ఒకటి ఎగ్ చాట్. ఇది చాలా ఫేమస్ అలాగే చాలా రుచికరంగా ఉంటుంది. ఈ ఎగ్ చాట్ చేసుకోవడం చాలా సులభం. నిమిషాల వ్యవధిలోనే ఈ ఎగ్ చాట్ తయారు చేసుకోవచ్చు. అయితే ఈ ఎగ్ చాట్ ఎలా చేసుకోవాలి? ఎగ్ చాట్ చేసుకోవడానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? వాటితో ఏ విధమైన ప్రయోజనాలు చేకూరతాయి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**కావాల్సిన పదార్థాలు**

నాలుగు ఉడికించిన గుడ్లు
సన్నగా తరిగిన ఉల్లిపాయలు
రెండు టొమాటోలు
రెండు పచ్చిమిర్చి
పెరుగు
వెల్లుల్లి
కొద్దిగా కొత్తిమీర తరుగు
పుదీనా ఆకులు
కొద్దిగా నిమ్మరసం
రుచికి సరిపడా ఉప్పు
రుచికి సరిపడా చాట్ మసాలా

**ఎగ్ చాట్ తయారీ విధానం..**

ఎగ్ చాట్ తయారు చేసుకోవడానికి ముందుగా నాలుగు గుడ్లు తీసుకొని ఉడకబెట్టుకోవాలి. వాటిని చల్లటి నీటిలో పెట్టి.. కూల్ అవ్వనివ్వాలి. ఇప్పుడు ఆ గుడ్లపై ఉండే పొరను తీసుకోవాలి. అలాగే గుడ్లను సమాంతరమైన నాలుగు ముక్కలుగా చేసుకోవాలి. ఇప్పుడు ఒక మిక్సీ జార్‌లో పుదీనా ఆకులు, కొత్తిమీర, ఉల్లిపాయ, అల్లం, ఒక చిన్న చెక్క నిమ్మరసం, వెల్లుల్లి, పచ్చిమిర్చి, వేసుకొని మెత్తగా రుబ్బుకోవాలి. అందులోనే రుచికి సరిపడా ఉప్పు కూడా వేసుకొని ఒక తిప్పు తిప్పి మెత్తగా రుబ్బుకోవాలి. ఇప్పుడు ఆ మిశ్రమంలోనే కొద్దిగా పెరుగు, కొంచెం చాట్ మసాలా వేసి ఒక తిప్పు తిప్పి ఒక బౌల్‌లో తీసుకోవాలి. ఇప్పుడు ముందుగా కోసి పెట్టుకున్న గుడ్డు ముక్కలను ఒక ప్లేట్‌లో తీసుకోవాలి. వాటిపైన మనం రుబ్బుకొని పెట్టుకున్న పుదీనా చట్నీ, సన్నగా తరిగిన ఉల్లిపాయలు, సన్నగా తరిగిన టమాటో ముక్కలు, పచ్చిమిర్చి, కొత్తిమీర చల్లుకోవాలి. చివరగా కొంచెం నిమ్మరసం పిండుకొని వాటిపైన చాట్ మసాలా వేసుకుంటే సరిపోతుంది.. ఎగ్ చాట్ సిద్ధమైపోయినట్లే. దీన్ని ఆస్వాదించడమే తరువాయి.

**ఎగ్ చాట్‌తో ఆరోగ్య ప్రయోజనాలు..**

గుడ్డు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ప్రతిరోజు గుడ్డు తినడం వల్ల శరీరానికి కావాల్సిన ప్రోటీన్, క్యాల్షియం వంటివి అందుతాయి. ఇది శరీర మరమ్మత్తుకు, కండరాల నిర్మాణానికి ఎంతగానో సహాయపడుతుంది. గుడ్డులోని ప్రోటీన్, శరీరానికి మంచి చేసే కొవ్వు పదార్థాలు.. మన బాడీకి కావాల్సిన ఎనర్జీని అందిస్తాయి. గుడ్డులో విటమిన్స్ పుష్కలంగా ఉంటాయి. అందులో విటమిన్‌ఏ,డీ, ఈ, కే శరీరానికి కావాల్సిన పోషకాలన్నిటినీ అందిస్తాయి. గుడ్డు చాట్ తినడం వల్ల ఇన్ని ప్రయోజనాలు లభిస్తాయి. అందుకే ఈ రెసిపీని ట్రై చేయడం మర్చిపోకండి.

# చలికాలంలో చర్మం నిగనిగలాడాలంటే ..



**ఈ టిప్స్ పాటించండి**

చలికాలం వచ్చేసింది. చర్మ సంరక్షణ, సౌందర్యం ఎంతో ముఖ్యం. ఈ కాలంలో ఎన్నో చర్మ సమస్యలు వస్తుంటాయి. చర్మం పాలిపోవడం.. పగిలిపోవడం వంటి ప్రాబ్లమ్స్ కనిపిస్తాయి. అయితే వీటి నుంచి రక్షణ ఎలా పొందాలో ఈ కథనంలో తెలుసుకుందాం.. చర్మం పొడి బారడం, చర్మం పగిలిపోవడం, చర్మంపై రాషెస్ రావడం, మొటిమలు వంటి సమస్యలు అధికమవుతాయి.

ఇలాంటి సమస్యల బారిన పడకుండా ఉండేందుకు వాటి నుంచి రక్షణ పొందేందుకు ఈ చలికాలంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ఆ జాగ్రత్తలు తీసుకోవడం వల్ల చర్మ సమస్యల నుంచి ఊరట పొందొచ్చు. ఆ జాగ్రత్తలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**బెస్ట్ మాయిశ్చరైజర్ వాడడం..**

చలికాలంలో అతిపెద్ద చర్మ సమస్య ఏదైనా ఉందంటే అది చర్మం పొడిబారడం. అలాగే చర్మం పగిలిపోవడం. ఈ సమస్యలు రాకుండా ఉండాలంటే మంచి మాయిశ్చరైజర్ వాడాల్సిందే. మంచి నూనె, కెమికల్స్ లేని మాయిశ్చరైజర్ వాడితే చాలా మంచిది. మంచి లోషన్ లేదా ఆయిల్ ఉన్న మాయిశ్చరైజర్ వాడడం వల్ల చర్మంపై ఒక లేయర్ ఏర్పడుతుంది. ఇది చర్మంలోని తేమను లాక్ చేసి ఉంచుతుంది. తద్వారా చర్మం పొడిబారకుండా ఉంటుంది. అందుకే సరైన మాయిశ్చరైజర్ ఎంచుకోవడం చాలా ముఖ్యం.

**హీటర్ వాడితే ఇవి మర్చిపోవద్దు!**

చలికాలంలో చలి నుంచి తప్పించుకోవడానికి చాలా మంది రూమ్ హీటర్లు వాడుతుంటారు. అయితే హీటర్లు వాడేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. హీటర్లకు దగ్గర ఎట్టిపరిస్థితుల్లోనూ కూర్చోకూడదు. అలాగే రూమ్ టెంపరేచర్‌ను మించి టెంపరేచర్ సెట్ చేసుకోకూడదు. అలా చేసుకోవడం వల్ల చర్మం చాలా సులభంగా పొడిబారుతుంది.

ఒకవేళ రూమ్ హీటర్లు వాడితే ఆ గదిలో ఒక పెద్ద గిన్నెల్లో నీళ్లను ఉంచాలి. ఎందుకంటే ఆ గిన్నెలోని నీరు ఆవిరై గదిలోని తేమను అలాగే సజావుగా ఉంచుతుంది. హీటర్లు లేదా హ్యూమిడిఫైర్ వినియోగించిన మంచి ఫలితాలను పొందవచ్చు. అనవసరమైన సమయాల్లో కూడా రూమ్ హీటర్ రావడం మంచిది కాదు.

**క్లెన్సింగ్..**

చలికాలంలో చర్మానికి క్లెన్సింగ్ చాలా మృదువుగా చేసుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే గట్టిగా కొంచెం కఠినంగా క్లెన్సింగ్ చేసుకోవడం వల్ల చర్మంలోని తేమ మొత్తం ఆవిరైపోయే అవకాశం ఉంటుంది. దీనిద్వారా చర్మం పగిలిపోవడం,
చర్మం పొడిబారడం వంటి సమస్యలు తలెత్తొచ్చు. అలాగే చర్మంలోని సహజసిద్ధమైన నూనె కూడా బయటికి వెళ్ళిపోతుంది. అందుకే క్లెన్సింగ్‌ను మృదువుగా చేసుకోవాలి. అలాగే హైలురోనిక్ యాసిడ్, గ్లిసర్టెన్ ఉన్న క్లెన్సర్లు వాదితే మంచి ఫలితాలు పొందొచ్చు.

**పుష్కలంగా నీరు తాగాలి..**

మన శరీరం, చర్మం ఎప్పుడూ హైడ్రేటెడ్‌గా ఉండాలంటే తప్పనిసరిగా తగినంత నీరు తాగాలి. అప్పుడే చర్మానికి కావాల్సిన నీరు అందుతుంది. అలాగే చర్మం కూడా ఎప్పుడూ తేమతో సజీవంగా కనిపిస్తుంది.

చలికాలం కాబట్టి మూత్రం ఎక్కువగా వచ్చే అవకాశం ఉండడంతో చాలామంది నీటిని చాలా తక్కువగా తాగుతుంటారు. అయితే ఈ చలికాలంలో కూడా నీటిని ఎక్కువగా తాగడం వల్ల చేమాం పొడిబారకుండా తేమతో ఉంటుంది.

**పోషకాల ఆహారం..**

ఎన్ని కెమికల్స్, క్రీమ్స్ వాడి సరైన ఆహారం లేకపోతే కచ్చితంగా చర్మానికి సంబంధించిన సమస్యలను నివారించలేము. చర్మ సమస్యలు తొలిగిపోవాలంటే యాంటీ యాక్సిడెంట్లు, విటమిన్స్, ఒమేగా 3 వంటి ఖనిజాలు ఉన్న ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలి. వాటిలోని పోషకాలు చర్మాన్ని యవ్వనంగా మార్చడంతో పాటు చర్మ సంబంధిత సమస్యల నుంచి దూరం చేస్తాయి.

**సన్‌స్క్రీన్ ముఖ్యం బిగిలు..**

చలికాలంలో సాధారణంగానే ఎండలు కొంచెం ఎక్కువగా ఉంటాయి. అలాగే చలి నుంచి తప్పించుకునేందుకు చాలా మంది ఎండలో నిలబడుతుంటారు. ఈ క్రమంలో అతినీలలోహిత కిరణాలు చర్మాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంటుంది.

అందుకే ఈ చలికాలంలో సన్‌ప్క్రీన్ వినియోగించడం కూడా చాలా ముఖ్యం. ఎలాంటి రసాయనాలు లేకుండా మంచి ఉపయోగాలు కలిగిన సన్‌ప్క్రీన్ వాడితే మంచి ప్రయోజనాలను పొందొచ్చు.

# రివ్యూ: మెకానిక్ రాకీ.. విష్వక్‌సేన్ ఖాతాలో హిట్ పడిందా?




ఈ ఏడాదిలో విష్వక్‌సేన్ కథానాయకుడిగా ప్రేక్షకుల ముందుకొచ్చిన మూడో చిత్రం... 'మెకానిక్ రాకీ'. 'గామి', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' తర్వాత ప్రేక్షకుల తీర్పుని కోరుతున్న చిత్రమిది. ఈ వారం విడుదలైన సినిమాల్లో బలమైన ప్రచారంతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ తదితర తారలూ ఈ సినిమాకి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచారు. మరి సినిమా ఎలా ఉంది? విష్వక్‌సేన్ ఖాతాలో హిట్ పడిందా?

కథేంటంటే: నగుమోము రాకేష్ అలియాస్ రాకీ (విష్వక్‌సేన్) బీటెక్ మధ్యలోనే ఆపేసిన ఓ యువకుడు. తండ్రి రామకృష్ణ (నరేష్ వీకే) నడుపుతున్న గ్యారేజీలో మెకానిక్‌గా సెటిల్ అయిపోతాడు. గ్యారేజ్‌లో రిపేర్లు చేయడంతోపాటు.. డ్రైవింగ్ కూడా నేర్పిస్తుంటాడు. రాకీ దగ్గర డ్రైవింగ్ నేర్చుకోవడం కోసం మాయ (శ్రద్ధా శ్రీనాథ్), ప్రియ (మీనాక్షి చౌదరి) వస్తారు. రాకీ చదువుకునేటప్పుడు తన మనసుకు దగ్గరైన అమ్మాయే ప్రియ. తన స్నేహితుడి చెల్లెలు కూడా. వీళ్లిద్దరి మధ్య ప్రేమప్రయాణం మొదలు అనుకునేలోపే నాటకీయ పరిణామాలతో కళాశాల వదిలేయాల్సి వస్తుంది రాకీ. డ్రైవింగ్ స్కూల్ కారణంగా చాలా రోజుల తర్వాత మళ్లీ కలిసిన ప్రియ గురించి రాకీకి తెలిసిన కొత్త విషయాలేమిటి? ప్రియ కోసం రాకీ ఏం చేశాడు? వాళ్లిద్దరి జీవితాల్ని మాయ ఎలా ప్రభావితం చేసింది? తదితర విషయాల్ని తెరపై చూడాల్సిందే.



## 'పుష్ప 2' ట్రైలర్ మరో రికార్డు.. ఆ జాబితాలో తొలి స్థానం

పుష్ప 2' ట్రైలర్ హంగామా కొనసాగుతోంది. తాజాగా మరో రికార్డు నెలకొల్పింది. 150 మిలియన్‌కి పైగా వ్యూస్, 3 మిలియన్‌కి పైగా లైక్స్ సాధించింది ప్రస్తుతం.. యూట్యూబ్ (ఇండియా) ట్రెండింగ్ జాబితాలో తొలి స్థానంలో నిలిచింది. సంబంధిత పోస్టర్ పంచుకుంటూ చిత్ర బృందం ఆనందం వ్యక్తం చేసింది. విడుదలైన 15 గంటలలోపు 40 మిలియన్ల వీక్షణలు పొందిన ఫస్ట్ సౌతిండియా మూవీ ట్రైలర్‌గా ఇది నిలిచిన సంగతి తెలిసిందే. విజువల్స్, యాక్షన్, డైలాగ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

రికార్డు స్థాయిలో వేడుక..

ఈ సినిమా ట్రైలర్ ఎంతగా అలరించిందో దాని విడుదల కోసం పట్నాలో నిర్వహించిన వేడుక సైతం ఆకర్షించింది. ఈవెంట్‌ను, తమ అభిమాన నటుడిని ప్రత్యక్షంగా చూసేందుకు రెండున్నర లక్షకుపైగా అభిమానులు వెళ్లడం గమనార్హం. ఆన్‌లైన్‌లోనూ అత్యధిక మంది చూసిన ఈవెంట్ ఇదేనని టీమ్ పేర్కొంది. తదుపరి ఈవెంట్‌ను ఈ నెల 24న చెన్నైలో నిర్వహించింది. అదే రోజు రాత్రి 7:02 గంటలకు స్పెషల్ సాంగ్ 'కిస్సిక్'ను విడుదల చేయనున్నారు. తెలుగు, తమిళ్, కన్నడలో గాయని సుభ్లాషిణి ఈ పాటను ఆలపించినట్టు చిత్ర బృందం తాజాగా అప్‌డేట్ ఇచ్చింది. మరికొన్ని నగరాల్లోనూ వేడుకలు ప్లాన్ చేశారు.

## పెళ్లి పనులు వాళ్లే చూసుకుంటామన్నారు



హీరో నాగచైతన్య, నటి శోభితా ధూళిపాళ్ల వివాహం డిసెంబరు 4న అన్నపూర్ణ స్టూడియోస్ వేదికగా జరగనున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వేడుక గురించి నాగార్జున ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడారు. పెళ్లి చాలా సింపుల్‌గా చేయాలని నాగ చైతన్య కోరినట్లు చెప్పారు.'ఇది మా నాన్నగారి శతజయంతి సంవత్సరం. అన్నపూర్ణ స్టూడియోస్ నాగచైతన్య శోభితల పెళ్లికి వేదిక కావడం నాకెంతో సంతోషంగా ఉంది. ఇది కేవలం ఓ స్టూడియో కాదు.. మా కుటుంబ వారసత్వంలో ఓ భాగం. మా నాన్నగారికి ఇష్టమైన ప్రదేశం. చైతన్య పెళ్లిని చాలా సింపుల్‌గా చేయమని కోరాడు. కుటుంబసభ్యులు, సన్నిహితులు, సినీ ప్రముఖులు మొత్తం 300 మందిని పిలవాలని అనుకుంటున్నాం. స్టూడియోలో అందమైన సెట్‌లో వీళ్ల పెళ్లి జరగనుంది. అలాగే పెళ్లి పనులు కూడా వాళ్లిద్దరే చేసుకుంటామన్నారు. ఆ స్టూడియోలో వసతులు అన్నీ ఉన్నాయి. ప్రతీ సంవత్సరం అక్కడ కనీసం 10 పెళ్లిళ్లు జరుగుతుంటాయి. శోభిత తల్లిదండ్రులు సంప్రదాయబద్ధంగా పెళ్లి చేయాలని కోరారు. నాకు కూడా ఆ మంత్రాలు వినడం ఎంతో ఇష్టం. అవి వింటుంటే మనసు ప్రశాంతంగా ఉంటుంది. నాగచైతన్య శోభితల పెళ్లి సంప్రదాయమైన తెలుగు పెళ్లి కానుంది. ప్రస్తుతానికి పెళ్లి పనులు జరుగుతున్నాయి. రిసెప్షన్ వివరాలు ఇప్పుడే చెప్పలేను' అన్నారు.



## ఆ డిష్ తినకుండా లక్నోను విడిచి వెళ్లలేనంటోన్న తమన్నా

తమన్నా ఓ ఫుడీ. కొత్త కొత్త ఫుడ్స్‌ను టేస్ట్ చేస్తూ ఉంటుంది. ఏ ప్రదేశానికి వెళ్లినా.. అక్కడున్న ఫేమస్ డిష్‌ను కచ్చితంగా టేస్ట్ చేయాల్సిందే. టేస్ట్ చేయడమే కాదు.. రుచికరమైన అప్‌డేట్‌లను కూడా తరచూ ఇన్‌స్టా వేదికగా పంచుకుంటుంటుంది. తాజాగా లక్నో ఫేమస్ డిష్ గురించి షేర్ చేసుకుంది ఈ మిల్కీ బ్యూటీ. ఈ డిష్‌ను టేస్ట్ చేయకుండా లక్నో నగరాన్ని విడిచి వెళ్లలేనని పేర్కొంది. ఇంతకీ తమన్నాకు ఇష్టమైన ఆ టేస్టీ ఫుడ్ ఏంటో ఊహించారా..? అదే మలై మఖన్ . దీన్ని నిమిష్, మలైయో అని కూడా పిలుస్తారు. ఇది ఓ స్వీట్ . శీతాకాలంలో దీన్ని ప్రత్యేకంగా తయారు చేస్తారు. ఈ డిష్ లక్నోతో పాటు కాన్పూర్, వారణాసిలో కూడా ప్రసిద్ధి.

printed& Published &edited by Chandra shekar vippala, from Adhya publications, hyderabad, phone no... 9951121243 (Trial version)